
నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 190 • పేజీలు : 8 • మంగళవారం 2 ఏప్రిల్ 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


## జగన్ అక్రమాస్తుల కేసుల్లో
# విచారణ..



- విచారణలో ఆలస్యంపై సిబిఐని ప్రశ్నించిన సుప్రీం
- నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయండి
- తదుపరి విచారణ ఆగస్టు 5 కి వాయిదా వేసిన సుప్రీం
- సీఎం అనే కారణాలతో విచారణలో జాప్యం జరగకూడదు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1 :** జగన్ అక్రమాస్తుల కేసుల్లో విచారణ ఎందుకు ఆలస్యమవుతోందని సీబీఐని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దీనికి గల కారణాలు చెబుతూ నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని.. విచారణ వేగంగా పూర్తిచేయాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్

మిగతా 7లో



# సంక్షేమ సారథికి నీరాజనాలు

- మేమంతా సిద్ధం బస్సుయాత్రకు పోటెత్తిన జనం.
- భారీ గజమాలతో ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ప్రజలు
- కదిరిలో జనమే జగన్-జగనే జనం
- జన సందోహంతో దద్దరిల్లిన కదిరి పట్టణం

**ముదిగుబ్బ , ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక):** శ్రీ సత్య సాయి జిల్లా ముదిగుబ్బలో సీఎం జగన్ రోడ్ షోకు భారీగా జనం తరలివచ్చారు. 11.20 గంటలకు మేమంతా సిద్ధం బస్సుయాత్రలో బత్తనపల్లి ముఖ్యమంత్రి జగన్ చేరుకున్నారు. 12 గంటల వరకు సుమారు 40

మిగతా 7లో

## ప్రజాక్షేత్రంలో జగన్‌ను దోషిగా
# నిలబెట్టాలి

- రాజకీయ స్వార్థం కోసం పెన్షనర్ల పొట్టకొట్టారు
- సొంత మనుషులకు నిధులన్నీ కట్టబెట్టిన జగన్
- ఎన్నికల ముందు ఖజానా ఖాళీచేసి వెళ్లిన జగన్
- టిడిపి నేతలు క్షేత్రస్థాయిలో సమస్యను పరిష్కరించాలి
- బూత్‌లెవల్ కార్యకర్తలతో చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్



**అమరావతి, ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక):** రాజకీయ స్వార్థం కోసం సీఎం జగన్ పెన్షనర్ల పొట్టకొట్టారని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. అధికారం నుంచి దిగిపోతూ కూడా జగన్ పైశాచికత్వం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి రాగానే రూ. 4 వేల పింఛన్ ఇస్తామని పునరుద్ఘాటించారు. తెదేపా నేతలు, బూత్ లెవల్ కార్యకర్తలతో సోమవారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ రెండు నెలలు ఎవరికైనా పింఛన్ అందకపోతే.. అది

మిగతా 7లో

## గ్రామ కార్యదర్శుల ద్వారా పెన్షన్ల పంపిణీ



- కలెక్టర్లకు సిఎస్ జవహర్‌రెడ్డి సూచన

**అమరావతి, ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక):** పింఛన్ల పంపిణీపై పలు జిల్లాల కలెక్టర్లకు ఏపీ ప్రభుత్వం పలు కీలక సూచనలు చేసింది. సోమవారం నాడు కలెక్టర్లతో సీఎస్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పింఛన్ల పంపిణీపై కలెక్టర్ల అభిప్రాయాలను సీఎస్ తీసుకున్నారు. ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేయొచ్చని సూచించారు. గ్రామ,

మిగతా 7లో

## జ్ఞానవాపి మసీదు వివాదం..

- పూజలు చేసుకోవచ్చని సుప్రీం స్పష్టీకరణ...



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1 :** ఉత్తరప్రదేశ్ వారణాసిలోని జ్ఞానవాపి మసీదు వివాదంపై సుప్రీంకోర్టు సోమవారం కీలక తీర్పు ఇచ్చింది. మసీదు దక్షిణం వైపు ఉన్న సెల్లార్‌లో హిందువులు ప్రార్థనలకు అనుమతి నిరాకరించాలన్న మసీదు కమిటీ అభ్యర్థనను సుప్రీంకోర్టు

మిగతా 7లో

## రాహుల్‌పై ఈసికి బిజెపి ఫిర్యాదు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎన్నికల కమిషన్‌కు బీజేపీ సోమవారం ఫిర్యాదు చేసింది. లోక్‌సభ ఎన్నికల్లో అధికార పార్టీ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడిందని, ఎన్నికలను బీజేపీ రిగ్గింగ్ చేస్తోందని రాహుల్ ఆదివారం ఢిల్లీలో జరిగిన ఇండియా కూటమి ర్యాలీలో ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్ పూరీ నేతృత్వంలోని బీజేపీ ప్రతినిధుల బృందం ఎన్నికల కమిషన్‌కు

మిగతా 7లో

## తీహార్ జైలుకు
# కేజ్రీవాల్



- కేజ్రీవాల్‌కు 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధింపు
- కొన్ని రోజుల తర్వాత కేజ్రీవాల్‌ను మళ్లీ కస్టడీలోకి తీసుకుంటాం..
- అప్పటిదాకా జ్యుడిషియల్ కస్టడీ విధించాలని వాదించిన ఈడీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1 :** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ

మిగతా 7లో



## వెంటనే పింఛన్ల పంపిణీ
# చేయాలి..

- పెన్షన్ల పంపిణీలో వైకాపా రాజకీయం
- పెన్షన్ల పంపిణీకి రాష్ట్రంలో ఉద్యోగులు లేరా..
- పింఛను అందుకునేందుకు 10 రోజులు నిరీక్షించాలా
- ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపణ

**అమరావతి, ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక):** పింఛన్లు పంపిణీ చేయ కుండా వైకాపా ప్రభుత్వం కావాలనే జాప్యం చేస్తోందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. రాజకీయ లబ్ధి కోసమే ఇలా చేస్తున్నారని మండిపడ్డారు. సామాన్యులు ఇబ్బందులు పడ్డా

మిగతా 7లో

## ఎన్నికల్లో కూటమిదే
# విజయం



- స్థాయిని దిగజార్చుకున్న కేశినేని...
- పుట్టుకతోనూ తాను ధనికుడి..
- ధనికులు అయితే ప్రజలకు సేవ చేయరా..
- బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి

**విజయవాడ, ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక):** ఎంపీ కేశినేని నాని వైసీపీలోకి వెళ్లిన తర్వాత మరీ తన స్థాయిని దిగజార్చుకుని

మిగతా 7లో

## ఏపిలో పెరిగిన
# అరాచకాలు..

- జనసేనలో చేరిన మండలి బుద్ధప్రసాద్
- అవనిగడ్డ నుంచే పోటీకి బుద్ధప్రసాద్ సంసిద్ధం..
- అవనిగడ్డలో తనను నిలబడాలని కోరిన పవన్
- తెలుగు భాష అభివృద్ధికి చాలా కృషి చేశా...





**అమరావతి, ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక):** మాజీ ఉపసభాపతి, టీడీపీ సీనియర్ నేత మండలి బుద్ధప్రసాద్ జనసేనలో చేరారు. సోమవారం మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో బుద్ధప్రసాద్ పార్టీ తీర్థం

మిగతా 7లో

## ఎపి కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా
# ఖరారు..!

- నేడు అధికారికంగా అభ్యర్థుల జాబితాను ప్రకటించే ఛాన్స్..
- 117 అసెంబ్లీ ,17 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులు ఖరారు..
- కాంగ్రెస్ అధిష్టానం ఆమోదం తెలిపినట్లు సమాచారం..



**అమరావతి, ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ పడే అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసినట్లు సమాచారం. 117 అసెంబ్లీ స్థానాలకు, 17 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేశారు. ఈ జాబితాను మంగళవారం

మిగతా 7లో

## దంచికొడుతున్న
# ఎండలు



- తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత
- నిప్పుల కుంపటిగా మారడంతో బెంబేలు
- మరో రెండుమూడు రోజులు ఇదే పరిస్థితి
- 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

**అమరావతి, ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక):** తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత కొరసాగుతోంది. ఎండలు తీవ్రరూపం దాల్చడంతో

మిగతా 7లో

## ఇమ్రాన్ ఖాన్‌కు బెయిల్ మంజూరు

- 14 ఏళ్ల జైలు శిక్షను రద్దుచేస్తూ నిర్ణయం



**ఇస్లామాబాద్,ఏప్రిల్ 1 :** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కు సుదీర్ఘ నిరీక్షణ తర్వాత సోమవారం బిగ్ రిలీఫ్ లభించింది. ప్రభుత్వ ఖజానా (తోషాఖానా) అవినీతి కేసులో

మిగతా 7లో


శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానము
తూర్పు కనుపూరు గ్రామం, చిల్లకూరు మండలం, తిరుపతి జిల్లా.

జాతర మహోత్సవ ఆహ్వానము
తేది : 02-04-2024 నుండి 05-04-2024 వరకు

జాతర కార్యక్రమాలు



తేది: 02-04-2024 మంగళవారం — జాతర ప్రారంభం శ్రీ పోలేరమ్మ అమ్మవారి నిలుపు సా॥ అమ్మవారికి అర్ధరథం పై సింహవాహన సేవ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి బంగారు చీర అలంకారము.

తేది: 03-04-2024 బుధవారం — "యారా" శ్రీగురునాధస్వామి శ్రీ అంకమ్మ వార్ల ఉత్సవము, గొల్లల వేడుకలు.

తేది: 04-04-2024 గురువారం — శ్రీ గురునాధస్వామి ఉత్సవము అమ్మవారికి ఉయ్యాల సేవ, అమ్మవారికి పూలంగి సేవ

తేది: 05-04-2024 శుక్రవారము — శ్రీ పోలేరమ్మను వెళ్ళనంపు ఉత్సవము

కళ్ళు మిరుమిట్లు గొలిపే విద్యుద్దీపాలంకరణ ప్రత్యేక ఆకర్షణ

ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు కలవు

తేది: 05.04.2024 శుక్రవారం ఉదయం 10 గం॥లకు శ్రీ అమ్మవారికి భక్తులచే కానుకగా సమర్పించిన దున్నపోతులను వేలం పాట వేయబడును.

గమనిక : జాతరలో జంతు బలులు నిషేదించడమైనది.

కార్యనిర్వహణాధికారి : కొమ్మలపూడి నవీన్‌కుమార్




## ప్రభుత్వంపై దుష్ప్రచారం
# తగదు..

- పెన్షన్ల నిలిపివేతలో టిడిపి హస్తం..
- పెన్షన్లు ఆపేయాలని ఎవరు ఎన్నికల కమిషన్‌కు వెళ్లారు..
- పెన్షన్ పంపిణీకి ప్రత్యేకమైన వ్యవస్థ ఏర్పాటు చేస్తాం..
- మండిపడ్డ మంత్రి బొత్స సత్యనారాయణ

7

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# ఎండాకాలం

ఎండాకాలం వచ్చేసింది,ఎండలు మండే రోజులు కాస్త ముందే వచ్చేసాయి. ఈసారి ఈ మూడు నెలలు ఏప్రిల్,మే,జూన్ వేసవి చాలా అధికంగా వుంటుందని భారత వాతావరణ శాఖ కూడా ప్రకటించింది. ఈ వరవడి దేశ వ్యాప్తంగా వుంటుంది. ఈసారి ఎక్కువ ప్రాంతాల్లో ఎక్కువ రోజులు ఎక్కువ వేడి నమోదయ్యే అవకాశాలు వున్నాయని శాస్త్రవేత్తల మాటలను బట్టి అర్థం చేసుకోవాలి. తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ లో ఎక్కువ వేడి నమోదు కానుంది. గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక, ఒడిశా,రాజస్థాన్, ఉత్తర ఛత్తీస్ గడ్ లో వేడిగాలులు అధికంగా ఉండనున్నాయి. ఒకప్పుడు ఇంతకంటే ఎక్కువ ఎండలే వుండేవి. కాకపోతే, ఋతువుల ప్రయాణం సక్రమంగా సాగేది. ప్రస్తుత కాలంలో ఆ సమతుల్యత పూర్తిగా దెబ్బతిన్నది. ప్రపంచంలోని మిగిలిన దేశాలతో పోల్చుకుంటే మన పరిస్థితులు విభిన్నంగా వుంటాయి. విస్తారమైన, విభిన్నమైన భౌగోళిక,నైసర్గిక ప్రాంతాలతో కూడు కున్న వాతావరణం మనది. దీనివలన దేశ వాతావరణాన్ని ఒకేలా చూడలేం, పూర్తిగా అంచనా వేయలేం. వాతావరణం ప్రకారం చూస్తే మన దేశాన్ని ఆరు ప్రధాన విభాగాలుగా విభజించాల్సి వస్తోంది. ఒకపక్క ఎడారి, ఇంకోపక్క మంచు ,మరో పక్క అడవులు,ఇంకోదెసలో పర్వతాలు, నదులు,సముద్రాలు వున్నాయి. ఉత్తర –దక్షిణ భారతాల మధ్య కూడా చాలా వ్యత్యాసం వుంది. దేశంలో అధిక భాగం ఉష్ణమండలంగానే పరిగణించాలి. ఈ శీతోష్ణస్థితులను బట్టే పూర్వులు మన ఆహారనియమాలు, వేషధరణ రచించారు. విదేశీ సంస్కృతి ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో వీటికి భిన్నంగా ప్రవర్తిస్తున్నాం. అందుకే అనేక రకాల ఆరోగ్యసమస్యలు చుట్టుముట్టుతున్నాయి. అతిస్వార్థం,మితిమీరిన జనాభా వల్ల ప్రకృతిని ధ్వంసం చేసుకున్నాం. పచ్చదనానికి దూరమై వెచ్చదనానికి దగ్గరయ్యాము. ప్రకృతిని, సహజ సిద్ధమైన గాలిని,చల్లదనాన్ని వీడి ఏసీల బాట పట్టాము. కుండనీళ్ల నుంచి ఫ్రిజ్ నీళ్లలోకి వచ్చేసాం. పండ్ల రసాల నుంచి కూల్ డ్రింక్స్ కు దగ్గరయ్యాము. కట్టెల పొయ్యి నుంచి కరెంట్ స్టవ్వులకు చేరుకున్నాం. పైకి అంతా బాగా కనిపిస్తున్నా, లోపల వేడి,జీవ రసాయనిక సమతుల్యతకు దూరమైనాము. తద్వారా రోగాలకు దగ్గరయ్యాము. ఈ క్రమంలో మన వ్యాధి నిరోధక శక్తి కూడా బాగా తగ్గిపోయింది. కాకపోతే,వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం,ఆరోగ్యస్పృహ పెరుగుతూ రావడం మంచి పరిణామం. ఎండలు మండుతున్న వేళ జాగ్రత్తలు పాటించడమే శిరోధార్యం. పిల్లలు,వృద్ధులు మరింత అప్రమత్తంగా వుండాలి. ఇంటి వాతావరణాన్ని చల్లగా ఉంచుకోవాలి. మంచినీరు,పండ్లరసాలు,మజ్జిగ,కొబ్బరినీళ్లు తరచుగా తీసుకోవాలి. వదులుగా వుండే కాటన్ డ్రెస్ వేసుకోవడం ముఖ్యం. ఆహారంలో తగినంత ఉప్పు,పోషకవిలువలు కూడా ఉండేట్లు చూసుకోవాలి. పసిపిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరం. వడదెబ్బల నుంచి రక్షణ పొందేలా మన దైనందిన కార్యక్రమాలను ప్రణాళిక చేసుకోవాలి. వడదెబ్బ వలన నాడీ వ్యవస్థ దెబ్బతినే అవకాశం వుంది. జాగ్రత్తగా వుండాలి. శారీరక పరిశుభ్రత కూడా ఎంతో ముఖ్యం. అధిక వర్షాల వల్ల ఒకరకమైన కష్టనష్టాలు వుంటే,ఎండల వల్ల ఇంకోరకమైన కష్టాలు ,ఇబ్బందులు ఉంటాయి. ఇప్పటికైనా మనిషి మేలుకోవాలి. ప్రకృతిని,పచ్చదనాన్ని కాపుడుకోవాలి. పచ్చదనాన్ని మరింత పెంచుకోవాలి. అరణ్యాలు బాగా పెరగాలి. జీవనంలో,జీవితంలో ప్రకృతికి దగ్గరవ్వాలి. శాస్త్రవేత్తల వంటి మన ఋషులు చూపిన బాటలో నడిస్తే ఎండలు మనల్ని ఏమీ చెయ్యలేవు.

## ఫోన్ ట్యాపింగ్‌లు..డబ్బుల పంపిణీ ప్రకంపనలు

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఫోన్ ట్యాపింగ్ లాగితే అనేక విషయాలు బయట పడుతున్నాయి. ఇందులో టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యలంలో ఎన్నికల్లో డబ్బుల పంపిణీ జరిగినట్లు తాజాగా గుర్తించారు. ఎన్నికల్లో గెలవడానికి, విపక్షాలను నిలవురించడానికి ఎంతగా అధికార దుర్వినియోగం జరిగిందో గమనించవచ్చు. నిజంగా ఇంత దారుణం జరగడం క్షమించరాని నేరంగా పరిగణించాలి. ఎన్నిక ల్లో గెలవడం కోసం పోలీసులను ఉపయోగించుకుని బయటపడుతన్నామన్న ధీమాతో ఉన్నప్పటికీ ప్రజలు ఇచ్చిన సాక్‌తో కెసిఆర్ మైండ్ బ్లాక్ అయ్యింది. ఎపిలోనూ ఇంతకాలం ఇదే తరహాలో వ్యవహారం నడిచిందని తెలుస్తోంది. అక్కడా ప్రభుత్వం మారితేనే అసలురంగు బయటపడుతుంది. గతంలో వైఎస్ హయాంలో 108 వాహనాల్లో డబ్బుల సరఫరా జరిగిందన్న ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడేమో పోలీసుల సమక్షంలోనే ఇలా డబ్బుల చేరవేత జరిగిందన్న ఆరోపణలు రావడం దుర్మార్గమైన కిరాతక చర్యగా చూడాలి. ప్రజలకోసం అని బయలుదేరి రైతులను పరామర్శించేందుకు వెళ్లిన కెసిఆర్ హుంకరింపులు చూస్తే సాధారణ తెలంగాణ వాసులు గుండెలు మండుతున్నాయి. ఆయనలో ఉన్న అసహనం బయట పడుతుంది. ఇన్ని అవకతవకలు బయటపడుతున్నా ఒక్కమాట కూడా మాట్లాడకుండా, ప్రభుత్వంపై నిందలు వేసే ప్రయత్నం చేయడం..దొంగేదొంగ అన్నట్లుగా ఉంది. ఇంతకాలం కెటిఆర్, హరీష్ రావు, కవితలు మాత్రమే ఇలా అసహనం వ్యక్తం చేశారు. ఇప్పుడు కెసిఆర్ కూడా తన అక్కసును వెళ్లగక్కు తున్నారని అర్థం అయ్యింది. అధికారం పోవడంతో కెసిఆర్ రంకెలు వేస్తున్నారు. కెసిఆర్ హయాంలో సిట్ అధికారులు ఎంత అరాచకంగా వ్యవహరించారో ఇప్పుడు తెలంగాణ పోలీసుల విచారణలో బయట పడుతుంటే కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. కొంతమంది అధికారులు ఉన్నతస్థాయి ఆదేశాల మేరకు తాము పోలీస్ అధికారులం అన్న విషయం విస్మరించి, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకంటే అధ్వానంగా డబ్బులను కూడా పంచారన్న విషయం చూస్తుంటే ఎంతగా బరితెగించారో అర్థం చేసుకోవచ్చు. విచారణ సమయంలో ఇప్పుడు అదుపులోకి తీసుకున్న పోలీసు అధికారుల్లో అత్యధికులు కెసిఆర్ సామాజిక వర్గానికి చెందినవారు కావడం కూడా కులగజ్జితో ఎంతకు తెగించారన్న విషయం మరింత ఆగ్రహం కలిగిస్తోంది. అంటే కులరక్కసి ఎంతగా పనిచేసిందో అర్థం చేసుకోవచ్చు. ఒకే సామాజిక వర్గానికి చెందిన కొందరు పోలీసు అధికారులు విచ్చలవిడితనంతో తెలంగాణను గుప్పిట పెట్టుకుని అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించారన్నది ప్రజలకు తెలిసి వస్తోంది. ఇప్పుడు పలువురుని ప్రశ్నిస్తే మా ఫోన్లు కూడా ట్యాపింగ్‌లో ఉన్నాయిని చెబుతున్నారు. ఏకంగా ఓ బిల్డర్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. తన ఫోన్ ట్యాపింగ్ చేసి తనను బెదరించి కోట్లు కొల్లగొట్టారని ఆరోపించాడు. ఇప్పుడా విషయంలోనూ విచారణ సాగుతోంది. కెసిఆర్ ప్రభుత్వం గద్దె దిగాక ...స్వేచ్ఛ వచ్చింది.. ఫోన్లు మాట్లాడే స్వేచ్ఛను పొందామని ప్రొఫెసర్ కోదండరామ్ చెప్పడం చూస్తే వీటి ఆగడాలు ఎంతగా మితిమీరి పోయాయో గమనించవచ్చు. ఎపిలోనూ ఇలాంటి తతంగమే జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. టిడిపి ఈ విషయంలో ఆరోపణలు చేస్తూనే ఉంది. అంటే తెలుగు రాష్ట్రాల్లో ఫోన్ ట్యాపింగ్ అన్నది ఒకే తరహాలో సాగిందని అర్థం చేసుకోవచ్చు. ఇరువురు ప్రభుత్వాధినేతలు కూడ బలుక్కుని చేశారని అనిపిస్తోంది. ఇకపోతే తమ ఫోన్లు ట్యాపింగ్ అవుతున్నాయి, దీంతో తమ కార్యకర్తలను అరెస్ట్ చేస్తున్నారని పిసిసి చీఫ్‌గ ఆఉన్న సమయంలో రేవంత్ తీవ్ర ఆరోపణలు చేశారు. నాటి ఇంటిలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు పేరు చెప్పి గట్టి హెచ్చరికుల చేశారు. ఈ క్రమంలో ఆనాటి ప్రభుత్వంలో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్కేంద్రంగా సాగిన ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పాత్రధారిగా భావిస్తున్న టి.ప్రభాకర్‌రావు పోలీసుల ఎదుట లొంగి పోనున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు అరెస్టయిన పోలీసు అధికారులు.. దర్యాప్తులో ప్రభాకర్‌రావు చెప్పినట్లు చేశాం అంటూ వాంగ్మూలం ఇవ్వడంతో అన్ని వేళ్లు ఎస్ఐబీ మాజీ చీఫ్ వైపే చూపుతున్నాయి. దాంతో ప్రభాకర్‌రావు అమెరికా నుంచి తిరుగు ప్రయాణ మయ్యారనే సంకేతాలు వస్తున్నాయి. గత ప్రభుత్వం చెప్పింది మేం చేశాం ప్రభాకర్ రావు ఇప్పటికే ఓ పోలీస్ అధికారితో వ్యాఖ్యానించారనే విషయం తెలిసిందే..!మొత్తంగా టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ(ఓఎస్డీ) రాధాకిషన్‌రావు దర్యాప్తులో చెబుతున్న విషయాలు విస్తు గొలిపేవిగా ఉన్నాయి.

# ప్రజాసేవకే జీవితం అంకితం చేసిన ఇటికాల మధుసూదనరావు



యుక్త వయసులో యువజన సంఘం స్థాపించారు. సత్యాగ్రహం చేసి వరంగల్లులో మొట్టమొదటగా అరెస్టయ్యారు. ఢిల్లీలో నిర్వహించిన 'ఆర్య వీర దళం' శిక్షణా శిబిరంలో శిక్షణ పొందారు. తానే ఒక శిబిరం నిర్వహించి మూడు వేల మందికి శిక్షణ యిచ్చారు. రెండు పర్యాయాలు లోక్ సభకు ఎన్నికయ్యారు ఇటికాల మధుసూదనరావు. ఇటికాల మధుసూదనరావు 1918 ఏప్రిల్ 5న జన్మించారు. వరంగల్ జిల్లా, వరంగల్ తాలూకా, భీంపల్లి గ్రామం వీరి జన్మస్థలం. తండ్రి బుచ్చయ్య మంచి పలుకబడి గల వ్యక్తి. మధుసూదనరావు ప్రాథమిక విద్యను భీంపల్లిలో పూర్తి చేసి, ప్రాథమికోన్నత విద్యను హన్మకొండలో పూర్తి చేశారు. అక్కడ మెట్రిక్ పూర్తి చేసిన అనంతరం చదువుకు స్వస్తి పలికారు. స్వాతంత్ర్యోద్యమం వైపు నడిచారు. విద్యార్థి దశలోనే మంచి క్రీడాకారునిగా గుర్తింపు పొందారు. విద్యార్థి నాయకునిగా ప్రశంసలందుకున్నారు. ఆటల పోటీల్లో పాల్గొని అనేక బహుమతులు అందుకున్నారు. ఆనాటికే అతనిలో పెల్లుబికిన నాయకత్వ లక్షణాలు తోటి విద్యార్థులను ఆకర్షించాయి. వారిని ఒక త్రాటిపైకి తెచ్చి "నిరంజన సంఘం" పేరుతో ఒక యువజన సంఘాన్ని స్థాపించారు. ఆ సంఘం తరఫున పలు కార్యక్రమాలు నిర్వహించారు. వక్తృత్వ పోటీలు, వ్యాస రచన పోటీలు, చర్చా గోష్ఠులను నిర్వహిస్తూ వారికి బహుమతులు కూడా అందిస్తూ వారిని ప్రోత్సహించేవారు. ఆ రోజుల్లో ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా గజానన ఉత్సవాలు నిర్వహించబడేవి. వరంగల్లు పట్టణంలో ఇవి అత్యంత వైభవంగా జరిగేవి. వాటి నిర్వహణా భాధ్యతను మధుసూదనరావు స్వీకరించి ప్రజలకు మరింత దగ్గరయ్యారు. 1938 వారి జీవితంలో అతి ముఖ్యమైన ఘట్టమని చెప్పవచ్చు. స్టేటు కాంగ్రెసుపై కొనసాగుతున్న నిషేధం తొలగించమని కోరుతూ సత్యాగ్రహం చేయటానికి సిద్ధమయ్యారు కొందరు జాతీయ నాయకులు. 1938 అక్టోబరు 24న గోవిందరావు నావల్, రామకృష్ణ దూత్, స్వామి రామానందతీర్థ, రావి నారాయణరెడ్డి లాంటి వారు హైదరాబాదులోని సుల్తాన్ బజార్‌లో సత్యాగ్రహం చేసి అరెస్టయ్యారు. మధుసూదనరావు హైదరాబాదుకు వెళ్ళకుండా, ఆ నాయకులతో కలవకుండా, స్వంత జిల్లా ముఖ్య పట్టణమైన వరంగల్లులో సత్యాగ్రహం చేసి అరెస్టయ్యారు. సత్యాగ్రహం చేసి వరంగల్లులో అరెస్టయిన ప్రప్రథమ నాయకునిగా చరిత్రలో నిలిచారు. అప్పటికి అతని వయసు 20 ఏళ్ళు మాత్రమే. ఆ అరెస్టు సందర్భంగా న్యాయస్థానం మధుసూదనరావుకు ఆరు నెలల కఠిన కారాగార శిక్ష విధించింది. ఆ శిక్షా కాలం కడు దుర్భరంగా గడిపారు. విడుదలయ్యాక స్వాతంత్ర్య సమరానికి సంబంధించిన కార్యక్రమాల్లో విరివిగా పాల్గొంటూ, సేవాకార్యక్రమాలు నిర్వహిస్తుండేవారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని మళ్ళీ అరెస్టయ్యారు. స్థానిక నాయకుల దృష్టిలో మంచి గుర్తింపు పొందారు. 1944లో ఢిల్లీలో 'అఖిల భారత ఆర్య వీర దళం' శిక్షణా తరగతులు నిర్వహించబడ్డాయి. దానిలో పాల్గొని అధినాయకత్వం దృష్టిలోకి వచ్చారు. ఈ శిబిరంలో మంచి క్రమశిక్షణ, సామర్థ్యం కనబరచినందుకు వీరికి బంగారు పతకం కానుకగా ఇచ్చారు నిర్వాహకులు. ఢిల్లీ పోటీలు యిచ్చిన ప్రేరణతో వరంగల్లులో తానే పోటీలు ఏర్పాటు చేసి మూడువేల మందికి శిక్షణ యిప్పించారు. వారిలో చాలామంది సుశిక్షితులైన త్యాగశీలురుగా గుర్తింపు పొందారు. ఆ తర్వాత వరంగల్లులో మధుసూదనరావును "కెప్టెన్" అని పిలవటం అలవాటయింది. 1946లో మహాత్మాగాంధీ మద్రాసు నుంచి వార్ధా వెళుతూ వరంగల్లులో ఆగి ఒక బహిరంగసభలో ప్రసంగించారు. ఆ సభ నిర్వహణ ఏర్పాట్లు తన భుజస్కంధాలపై వేసుకుని, అత్యంత దక్షతతో శ్రమించి, గాంధీజీ సభను దిగ్విజయం చేయటానికి కృషి సల్పారు. పలువురి ప్రశంసలందుకున్నారు. దేశానికి 1947లో స్వాతంత్ర్యం సిద్ధించిన పిదప స్వదేశ సంస్థానాలన్నీ ఒక్కొక్కటిగా ఇండియన్ యూనియన్‌లో ఐక్యమైపోతున్నా, హైదరాబాదు సంస్థానం స్వతంత్రంగా ఉండాలనే ప్రయత్నాలు కొనసాగించింది. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్వామి రామానందతీర్థ నాయకత్వంలో స్టేటు కాంగ్రెసు సత్యాగ్రహాలు ప్రారంభించింది. భారత జాతీయ త్రివర్ణ పతాకం ఎగరేసి పలువురు అరెస్టయ్యారు. వారిలో మధుసూదనరావు కూడా వున్నారు. 1948లో హైదరాబాదులో పోలీసు చర్య జరిగి నిజాం పాలన అంతమై, అరెస్టయిన వారు విడుదల చేయబడ్డారు. 1948లో వరంగల్ సిటీ సైన్స్ కాంగ్రెసు జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. డి.సి.సి. వర్కింగ్ మెంబరుగా, పి.సి.సి. సభ్యునిగా, కార్యదర్శిగా కొనసాగారు. హైదరాబాదు హిందీ ప్రచార సభ అధ్యక్షునిగా, వరంగల్ మహా విద్యాలయం ప్రారంభ అధ్యక్షునిగా, వరంగల్ జిల్లా ఆదివాసీ సేవాసంఘం అధ్యక్షులుగా 1950లో బాధ్యతలు నిర్వర్తించారు. వరంగల్ జిల్లా వెనుకబడిన తరగతుల మరియు సేవాసంఘం అధ్యక్షులుగా 1953లో పనిచేశారు. తెలంగాణ ఆదివాసి సేవాసంఘం సలహాదారునిగా, ఎ.పి. లేబర్ అడ్వయిజరీ బోర్డు సభ్యునిగా, భారతీయ కళామందిర్ ఉపాధ్యక్షునిగా, వరంగల్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షునిగా, ఫైనాన్స్ సబ్ కమిటీ సలహాదారుగా కొనసాగారు. వారి కాలంలో అనేక గ్రంథాలయాల ఏర్పాటు, రాత్రి పాఠశాలల ప్రారంభం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం జరిగాయి. 1957 నాటికి పార్లమెంటు ఎన్నికల వైపు దృష్టి సారించారు. 1957 ఎన్నికల్లో మహబూబాబాద్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేసి, పి.డి.యఫ్. అభ్యర్థి సర్వ దేవభట్ల రామనాథాన్ని 7,256 ఓట్ల తేడాతో ఓడించి పార్లమెంటులో కాలు మోపారు. 1962లో కూడా మహబూబాబాద్ పార్లమెంటు స్థానం (1965 ఉప ఎన్నిక తర్వాత రద్దయి, 2009 తర్వాత పూర్తిగా రద్దయింది) నుంచే కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేసి, సి.పి.ఐ. అభ్యర్థి తీగల సత్యనారాయణరావును 13,570 ఓట్ల తేడాతో ఓడించి రెండవసారి పార్లమెంటులో కాలు మోపారు. ఆ పదవీకాలం పూర్తి కాకముందే 1964 డిసెంబరులో మరణించారు.

దాసరి ఆళ్వారస్వామి

# భారతదేశంలో గుండెపోటు మరణాలు

భారతదేశంలో గుండెపోటుమరణాలు కొలెస్ట్రాల్ పెరగడం కారణంగా ఎక్కువగా జరుగుతున్నాయని గుర్తుంచుకోండి. అమెరికాలోని చాలా పెద్ద కంపెనీలు భారతదేశంలోని హృద్రోగులకు వేలకోట్ల విలువైన మందులను విక్రయిస్తున్నాయి. కానీ మీకు ఏదైనా గుండె సంభందించి సమస్య ఉంటే, డాక్టర్ యాంజియోప్లాస్టీ చేయించుకోమని చెబుతారు. ఈ ఆపరేషన్‌లో, డాక్టర్ గుండె ట్యూబ్‌లో స్టంట్ అని పిలువబడే స్ప్రింగ్‌ను చొప్పిస్తారు. ఈ స్టంట్ అమెరికాలో తయారు చేయబడుతుంది. మరియు దీని ఉత్పత్తి ధర కేవలం రూ. 150–180. ఈ స్టంట్‌ను ఇండియాకు తీసుకొచ్చి 3నుంచి5 లక్షల రూపాయలకు విక్రయించి దోచుకుంటున్నారు. డాక్టర్లకు లక్షల రూపాయల కమీషన్ వస్తుంది. అందుకే యాంజియోప్లాస్టీ చేయించుకోమని పదే పదే అడుగుతారు. కొలెస్ట్రాల్, బిపి లేదా గుండెపోటుకు యాంజియోప్లాస్టీ ఆపరేషన్ ప్రధాన కారణం. ఇది ఎవరికీ ఎప్పుడూ విజయవంతం కాదు. ఎందుకంటే డాక్టర్ హార్ట్ ట్యూబ్ లో పెట్టే స్ప్రింగ్ బాల్ పాయింట్ పెన్ను స్ప్రింగ్ లాంటిది. అయితే కొన్ని నెలల్లోనే ఆ స్ప్రింగ్‌కి రెండు వైపులా కొలెస్ట్రాల్ మరియు కొవ్వు పేరుకు పోవడం ప్రారంభమవుతుంది. దీని కారణంగానే రెండోసారి గుండెపోటు వస్తుంది. మళ్లీ యాంజియోప్లాస్టీ చేయించు కోవాలని డాక్టర్ చెపుతారు. లక్షల రూపాయలు దోచుకుని నీ ప్రాణం తీస్తారు.



**ఆయుర్వేద చికిత్స:** అల్లం రసం – ఇది రక్తాన్ని పలుచగా చేస్తుంది. ఇది సహజ పద్ధతిలో నొప్పిని 90% తగ్గిస్తుంది. **వెల్లుల్లి రసం:** ఇందులో ఉండే అల్లిసిన్ మూలకం కొలెస్ట్రాల్ మరియు బీపీని తగ్గిస్తుంది. దాంతో హార్ట్ బ్లాక్స్ ఓపెన్ అవుతాయి. **నిమ్మరసం :** ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, పొటాషియం రక్తాన్ని శుభ్రపరుస్తాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. **ఆపిల్ సైడర్ వెనిగర్ :** ఇందులో 90 రకాల మూలకాలు ఉన్నాయి, ఇవి శరీరంలోని అన్ని నరాల బ్లాక్సు ను తెరుస్తాయి, కడుపుని శుభ్రపరుస్తాయి. మరియు అలసటను తొలగిస్తాయి. **ఈ దేశీయ ఔషధాలు ఇలా ఉపయోగించండి :** 1- ఒక కప్పు నిమ్మరసం తీసుకోండి. 2- ఒక కప్పు అల్లం రసం తీసుకోండి. 3- ఒక కప్పు వెల్లుల్లి రసం తీసుకోండి. 4-ఒక కప్పు ఆపిల్ సైడర్ వెనిగర్ తీసుకోండి. నాలుగింటినీ కలపండి. మరియు తక్కువ మంట మీద వేడి చేయండి, 3 కప్పులు మిగిలి ఉన్నప్పుడు, దానిని చల్లబరచండి ఇప్పుడు మీరు దానికి 3 కప్పుల తేనె కలపండి. ఈ ఔషధం 3 స్పూన్లు ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోండి. అన్ని బ్లాక్సు అయిపోతాయి. ప్రతి ఒక్కరూ ఈ ఔషధంతో తమను తాము రక్షించుకోండి. గుండెపోటును ఎలా నివారించాలి? గుండెపోటు సమయంలో చాలా మంది ఒంటరిగా ఉంటారు కాబట్టి, వారికి ఎటువంటి సహాయం లేకుండా శ్వాస తీసుకో వడంలో ఇబ్బంది ఉంటుంది. గుండె పోటురాగానే మూర్ఛ పోవడం ప్రారంభమవుతుంది. కేవలం 10 సెకన్లు మాత్రమే ఉంటాయి. అటువంటి స్థితిలో, బాధితుడు తీవ్రంగా దగ్గాలి. దగ్గు చాలా బలంగా ఉండాలి. ఛాతీలోంచి ఉమ్మి వచ్చేంతవరకు దగ్గాలి. సహాయం వచ్చే వరకు ప్రక్రియ పునరావృతం చేయాలి. తద్వారా హార్ట్ బీట్ సాధారణంగా ఉంటుంది గట్టిగా దగ్గడంవలన ఊపిరితిత్తులు శ్వాసఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తుంది. బిగ్గరగా దగ్గడం వల్ల గుండె కుంచించు కుపోయి రక్త ప్రసరణ క్రమం తప్పకుండా నడుస్తుంది.

# "విధి నిర్వహణ సరేసరి..హక్కుల మాటేమిటి మరి"

శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరక్కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీసు వ్యవస్థ. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేము, బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు పోలీసేనన్నది నగ్న సత్యం..అత్యవసర సర్వీసుల చట్టం ప్రకారం క్రమశిక్షణతో పనిచేస్తూ, శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన పోలీసు వ్యవస్థలో కానిస్టేబుళ్ళు కనీసం ప్రాథమిక హక్కులకు కూడా నోచుకోవడం లేదు. బ్రిటిష్ పరిపాలన అంతమై డెబ్బది అయిదు వసంతాలు దాటుతున్నా, వారు రూపొందించిన పోలీసు వ్యవస్థలో, ఆశించిన స్థాయిలో, అధునిక సమకాలీన సమాజ పరిస్థితుల కనుగుణంగా, మౌలిక మార్పులు చోటు చేసుకోక పోవడం శోచనీయం. పెరుగుతున్న జనాభా దృష్ట్యా, ఇన్నేళ్ళుగా జరుగుతున్న రిక్రూట్మెంట్ తర్వాత కూడా, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది కూడా తక్కువే. ఉన్న పోలీసు ఉద్యోగులు, వ్యయ ప్రయాసల కోర్చి అదనపు పని గంటలలో శక్తికి మించి శ్రమిస్తున్నప్పటికీ, వీరి శ్రమకు తగిన ఫలితం లభించకపోగా, పడిన కష్టానికి కనీస గుర్తింపునకు సైతం నోచుకోవడం లేదు. ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులవలె, పోలీసు సిబ్బందికి కనీస సెలవులు, పండగ సెలవులు కూడా వర్తింపక పోవడాన్ని బట్టి వారి ఇబ్బందులు ఎలా ఉంటాయో ఊహించు కోవచ్చు. ఈ శాఖ సిబ్బందికి కేవలం 15 క్యాజువల్ లీవులు, 15 ప్రత్యేక అనుమతి సెలవులు మాత్రమే ఉంటాయి. అయితే పై అధికారి దయాదాక్షిణ్యాలపై ఈ సెలవులను వాడుకునే అవకాశాలుంటాయి. పోలీసు శాఖ సామర్థ్యం, పనితీరు ఆ శాఖలోని క్రింది స్థాయి ఉద్యోగులైన కానిస్టేబుల్లు మరియు హెడ్ కానిస్టేబుల్స్ పైననే ఆధార పడి ఉంటుందనేది నగ్నసత్యం. విధి నిర్వహణలో, ప్రత్యక్షంగా ప్రజలకు అందుబాటులో ఉండేది వారు. ప్రజల నుండి ఎదురయ్యే ప్రతిఘటనలు, ఛీత్కారాలు, విమర్శలు, ప్రమాదాలూ అనుభవించాల్సిందే వీరే. ఎప్పుడు ఏ విధి నిర్వహణ చేయాలో, తెలియని స్థితిలో, ఎక్కడికి వెళ్ళాలో, కనీసం కట్టుకున్న ఇల్లాలు, కుటుంబ సభ్యులకు కూడా చెప్పకుండా వెళ్ళాల్సిన దుస్థితులు అను క్షణం ఎదురవుతూనే ఉంటాయి. ఎనిమిది గంటల పని దినాలు ఈ శాఖ ఉద్యోగులకు ఏనాడు వర్తించవు. ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి, రౌడీలు, గూండాలు, దొంగలు, సాయుధులైన అజ్ఞాతులతో ప్రాణాలకు తెగించి తలపడడం, రాత్రివేళల్లో ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో వీరు కర్తవ్య నిర్వహణలో భాగంగా మేల్కొని ఉండడం, గాలింపు చర్యల పేరిట అంధకారంలో, కీకారణ్యంలో, చెట్టూ, పుట్టా పట్టుకు తిరగడం అనూహ్య ప్రమాదాలకు గురికావడం పోలీసులకు నిత్య కృత్యమే అవుతున్నది. తమ ప్రాంతానికి ప్రముఖులెవరైనా వస్తే, మారుమూల గ్రామాలకు వారు వెళితే, బందోబస్తులో భాగంగా, గంటల కొద్దీ, ఒకోసారి రోజుల ముందే ఆ ప్రాంతానికి వెళ్ళి, వి.ఐ.పి.లు వచ్చి వెళ్ళే వరకూ, రాత్రి, పగలూ తేడా లేకుండా పడిగాపులు గాస్తూ, శ్రమకోర్చి, ఎండా, వానా, చలికి వెరవక ధర్మ నిష్ఠతో , కార్యదీక్షతో పనిచేసినా, అప్పుడప్పుడూ ఉన్నతా ధికారుల అగ్రహానికి గురి కాక తప్పని పరిస్థితులు ఎదురవడం బాధాకరం. ఇవన్నింటికి తోడు అధికారుల కనుసన్నలలో మెదులుతూ, వారికి అనుకూలంగా నడుచుకుంటూ స్వంత పనులు గాలికొదిలి, అధికారుల పనులను చేయక తప్పని దుస్థితులు వారికి చర్విత చర్వణాలే అవుతున్నాయి. ఇన్ని ఇబ్బందులను, సవాళ్ళను ఎదుర్కొని, చిత్తశుద్ధితో, కార్యదీక్షా దక్షతతో, అంకిత భావంతో విధులను నిర్వర్తించినా, ప్రశంసలూ, అవార్డులు, పురస్కారాలూ, బహుమానాలూ, ఎక్కువగా అధికారులకే దక్కుతాయనేది నిర్వివాదాంశం. పోలీసు కానిస్టేబులుకు కచ్చితమైన పని గంటలుండాలని, ఎనిమిది గంటలకు మించి పని చేయిస్తే, ఆ శ్రమకు ప్రతిఫలం అందించాలని గతంలో "ధర్మవీర కమిషన్" సూచించారు. అది ఏనాడు అమలుకు నోచుకోక పోవడం విచారకరం. పోలీసు వ్యవస్థలోమార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి



సూచనల అమలులో, పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. "సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్ట పరిరక్షణే ధ్యేయంగా", ప్రజా రక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు "స్వీయ రక్షణే" నేటి పరిస్థితుల్లో కరువు కాగా, త్యాగ శీలులైన రక్షక భటులు తీవ్రవా దులకు టార్గెట్లుగా మారుతూ, అనుక్షణరొ ప్రమాదం అంచున పయనిస్తూ, విధినిర్వహణలోమ మేకమవుతున్నారు. తెలంగాణ గత ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ బలో పేతానికి కృషి చేసింది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శాంతి భద్రతల నిర్వహణ కోసం 350 కోట్ల రూపాయల నిధులను కేటాయించారు. అలాగే పోలీసు స్టేషన్లకు పెద్దమొత్తంలో కొత్త వాహనాలను సమకూర్చిన ఘనత కూడా టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కింది. రాష్ట్రంలో ప్రతి పోలీసు స్టేషన్ కు అధునాతన సౌకర్యాలతో కూడిన వాహనాలు ఉండాలనే ఉద్దేశ్యంతోనే మొత్తం 600 టాటా సుమోలు, 1600 ఇన్నోవాకార్లు, 1500 మోటారు సైకిల్ కొనుగోలు తో పాటు, ప్రతి నెల పోలీస్ స్టేషన్ నిర్వహణకు, కమిషనరేట్ పరిధిలోని పోలీసు స్టేషను 75 వేలు, జిల్లా కేంద్రంలోని పోలీసు స్టేషను 50 వేలు, పట్టణ మండల పోలీసు స్టేషన్లకు 25 వేల చొప్పున నిధులను సమకూర్చి పోలీసు వ్యవస్థను పటిష్టం పరిచారు. ఇటీవల 'హోంగార్డు'లకు జీతభత్యాలను కూడా పెంచింది. పోలీసులకు, వారాంతరపు సెలవులను ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం ఆచరణపై దృష్టి సారించ లేక పోయింది...అలాగే క్రింది స్థాయి పదోన్నతుల ప్రక్రియ కొనసాగించ లేక పోయింది. ప్రధానంగా "మీ వెంటే మేమున్నాం" అంటూ వారికి అన్ని విధాలా అభయహస్తం అందిస్తూ, "మీ సంక్షేమమే మాకు ముఖ్యం"అనే భరోసా కలిగిస్తూ, పోలీసుల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొనేలా కొత్త కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

రామ కిష్టయ్య సంగనభట్ల...

# ఫస్ట్ తారీకుకు పెన్షన్ ఇవ్వలేని స్థితి

**డబ్బు లేకే పెన్షన్‌లు ఆలస్యం**

**గోకవరం సొసైటీ మాజీ చైర్మన్ గాజింగం**



గోకవరం, ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక) : వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ను దివాలా తీసే విధంగా పరిపాలన సాగించిందని దీనివల్లనే నెలలో మొదటి తారీఖున పెన్షన్ అందించలేక తికమక పడుతుందని,వీరి యొక్క చేతగానితనాన్ని ప్రతిపక్షం పై రుద్దుతున్నారని గోకవరంలో టిడిపి నాయకులు మండిపడ్డారు. సోమవారం తెలుగుదేశంపార్టీ నాయకులు, గోకవరం మాజీ సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్తిబాబు మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వం ప్రతిరోజు పాలన అప్పుల మీదే సాగించిందని, సంపద సృష్టించలేక పెన్షన్ ఇవ్వడానికి కూడా ఇప్పుడు జాప్యం జరుగుతుందని ఆయన ఎద్దేవా చేశారు. ఎలక్షన్ కమిషన్ వాలంటీర్ వ్యవస్థను పక్కన పెట్టిందని అన్నారు. చంద్రబాబు నాయుడు వల్లే పెన్షన్ లు ఆగిపోయాయని వైసిపి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని ,అలాంటి వారికి వాస్తవాలు తెలియజేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో పంచాయతీ వ్యవస్థ ద్వారా పెన్షన్ సక్రమంగా సమయానికి అందేవని, రెండు వందల పెన్షన్ కూడా రెండు వేలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదని అయన గుర్తు చేశారు. పంచాయతీ స్టాఫ్‌తో పాటు ఇప్పుడు సచివాలయం ఉద్యోగులు ప్రతి గ్రామంలో ఉన్నారని డబ్బులు ఉంటే పెన్షన్ ఇవ్వడం ఒక రోజుపని అని కానీ వైసీపీ అలా చేయకుండా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు,ఒంటరి మహిళల జీవితాలతో ఆడుకుంటుందని ఆయన తెలిపారు. తెలుగుదేశం నాయకులు మాజీ జెడ్పిటిసి పాలూరు బోసుబాబు, తెలుగుదేశం రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీ గునిపే భరత్ మాట్లాడారు. జక్కల చిన్ని, బొబ్బర్ల కామరాజు, బరుకు రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన
# జనపరెడ్డి బాబు



**గోకవరం, ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక) :** గోకవరం మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ తాజా మాజీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు (బాబు) సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబానికి చెందిన బాబుకు, ప్రజాదరణ కలిగిన నాయకుడిగా గుర్తింపు వుంది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్లలో జరిగిన కార్యక్రమంలో జనపరెడ్డి బాబుకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జనసేన, బిజెపి కూటమి అభివృద్ధి జ్యోతుల నెహ్రూ సమక్షంలో ఆయన తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జనపరెడ్డి బాబు ఇంతవరకు సేవలందించారు. జగ్గంపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీటు మాజీ మంత్రి తోట నరసింహంనకు వెల్లడించిన తర్వాత ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుతో కలిసి ఇప్పటివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆయన పని చేశారు. ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పిన బాబు, జ్యోతుల నెహ్రూ, నవీన్ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తూ తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జ్యోతుల నెహ్రూ విజయానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని బాబు వెల్లడించారు. అదేవిధంగా భూపాలపట్నం ప్రసాద్ జ్యోతుల నెహ్రూ సమక్షంలో చంద్రబాబు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.



## నంది అవార్డు అందుకున్న
# భాను తేజ



**అమలాపురం, ఏప్రిల్ 1, ఆంధ్ర పత్రిక :** అమలాపురం పట్టణానికి చెందిన శ్రీ కళక్షేత్ర విద్యార్థిని తురగా భాను శ్రీ ఐశ్వర్య ఉగాది నంది పురస్కారం అందుకుంది. కాకినాడకు చెందిన సూర్య నృత్య కళానికేతన్ 15వ వార్షికోత్సవంలో భాగంగా ఉగాది నంది పురస్కారాన్ని భాను శ్రీ ఐశ్వర్‌కు అందించారు. ఈ సందర్భంగా భాను శ్రీ ఐశ్వర్య ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో పాటు పలువురు అభినందించారు.

# బాలుడి హత్య కేసులో నిందితుల అరెస్టు



**ఎటపాక ఏప్రిల్ 01(ఆంధ్రపత్రిక):** అల్లూరి జిల్లా మండలంలోని వెంకటరెడ్డి పేటలో మార్చి 25న వేంకటేశ్వర స్వామి కల్యాణం సందర్భంగా జరిగిన గొడవలో బాలుడు ఆజ్మీర సాయికు మార్ (15) హత్య చేసిన కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ డి.రామారావు తెలిపారు. ఎస్ఐ పార్థసారథితో కలిసి ఆదివారం నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. సీఐ మాట్లాడుతూ భద్రాచలానికి చెందిన కొందరు కల్యాణం కోసం వెళ్లి అక్కడ అన్నదానంలో భోజనం తీసుకుని సమీపంలోని జామాయిల్ తోటలో తింటున్నారు. అదే సమ యంలో అటుగా వచ్చిన సాయికుమార్ వద్ద వాటర్ బాటిల్ లాక్కునే ప్రయత్నం చేశారు. అతడితో గొడవపడి రాళ్లతో కొట్టి చంపుతామని బెదిరించారు.దీంతో సాయికుమార్ తన స్నేహితులు, బంధువులకు ఈ విషయం చెప్పి వారిని తీసుకొచ్చి వారితో గొడవకు దిగారు. అప్పటికే మద్యం,గంజాయి మత్తులో ఉన్న వారంతా విచక్షణ కోల్పోయి తమ వద్దనున్న కత్తితో సాయికుమార్‌తో పాటు మరో ఇద్దరిని పొడిచారు. దీంతో వారిని హుటాహుటిన భద్రాచలం ప్రాంతీయ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తుండగా సాయి కుమార్ మృతిచెందాడు.అప్పటి నుంచి నిందితులు పరారీలో ఉన్నారు. ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు వారిని పట్టుకోవడానికి పోలీసులు నాలుగు బృందాలుగా విడిపోయి గాలిస్తున్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని బొజ్జికుప్ప గ్రామ శివారు రాయి గూడెం కూడలి వద్ద ఆరుగురు నిందితుల ను పట్టుకుని విచారించగా నేరం అంగీకరించారని తెలిపారు. వారి నుంచి హత్యకు ఉపయోగిం చిన కత్తిని, అయిదు సెల్ ఫోన్ లు, హత్య సమయంలో రక్తపు మరకలు అంటిన దుస్తులు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులు మత్తు పదార్థాలకు (మద్యం, గంజాయి) బానిసలై రాత్రిపూట ఒంటరిగా వెళ్తున్న వారిని అడ్డగించి కత్తితో బెదిరించి డబ్బులు లాక్కొని జల్సాలు చేస్తుంటారని వెల్లడించారు. నిందితులంతా మైనర్లని సీఐ వెల్లడించారు. పట్టు కోవడం లో చాకచక్యంగా వ్యవహరించిన ఎట పాక సీఐ రామారావు, ఎస్ఐ పార్థసారది. హెడ్ కానిస్టేబుళ్లు శివరామకృష్ణ, నాగరాజు, అప్పన్న, కానిస్టేబులు నాగేశ్వరరావు, ప్రదీప్ లను ఎస్పీ అభినందించారు.

## నవోదయ స్కూల్లో సీట్ సాధించిన
# నెల్లిపాక ఎంపీపీ స్కూల్ విద్యార్థి విక్షిత్ అభిరామ్



**ఎటపాక ఏప్రిల్01(ఆంధ్రపత్రిక):** అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థి నవోదయ ఎంట్రన్స్ లో ఉత్తీర్ణత పొంది సీటు దక్కించుకున్నాడు, పాఠశాల ఉపాధ్యాయులు బోధించిన బోధన నవోదయ సీట్ రావడానికి కారణమని విద్యార్థి తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆంగ్ల విద్య విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే విధంగా ఉందని విద్యార్థులు ఆంగ్లంలో చదివి ఎంట్రన్స్‌లో ఎటపాక మండల నెల్లిపాక పాఠశాలకు మంచి పేరు తీసుకు రావడంలో ముందంజలో ఉన్నారని గర్వంగా చెప్పుకుంటున్నారు ఉపాధ్యాయులు, నెల్లిపాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థి నక్క. విక్షిత్ అభి రామ్ కు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## ప్రైవేట్ ఆస్పత్రులకు
# సింగిల్ విండో అనుమతులివ్వాలి



**కాకినాడ, మార్చి 31(ఆంధ్ర పత్రిక):** ప్రైవేట్ ఆస్పత్రుల ఏర్పాట్ల నిమిత్తం పలు రకాలుగా పలు విభాగాలు నుండి అనుమతులు తీసుకోవాల్సి వస్తోందని దానిని సింగిల్ విండో ద్వారా ఇచ్చి ప్రోత్సహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్ అసోసియేషన్ (అప్న) కోరింది. అలాగే ప్రైవేట్ ఆస్పత్రులు ఎదుర్కొంటున్న సమస్యలను, వైద్యరంగం ఎదుర్కొంటున్న సమస్యలను వినిపించేందుకు వైద్యుల తరుపున ఒక ఎమ్మెల్సీని నియమించాలని అప్న ప్రభుత్వాన్ని కోరింది. ఆదివారం కాకినాడలోని ఐఎంఏ హాలులో అప్న పదవ రాష్ట్ర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన అప్న రాష్ట్ర అధ్యక్షులు వై కళ్యాణ చక్రవర్తి తర్వాత ఏడాది ఎన్నుకోబోయే అధ్యక్షుడు ఏవి సుబ్బారెడ్డిలు విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులను ఏర్పాటు చేసుకోటానికి చాలా ఇబ్బందికరంగా ఉందని వైద్యవృత్తిని వదిలి వాటికోసం తిరగాల్సిన పని ఉంటుందన్నారు.

అందువల్ల దానిని సింగిల్ విండోకే అనుమతికే పరిమితం చేయాలని సూచించారు. అలాగే ఆసుపత్రి నుంచి వెలువడే చెత్త సమీకరణకు ఐదేళ్లకోసారి తీసుకునే అనుమతులను రద్దు చేయాలని సూచించారు. ఆసుపత్రులను సేవ చేసే వాటిగానే చూడాలని అలా కాకుండా ప్రభుత్వం ట్రేడ్ లైసెన్స్ పేరుతో వసూలు చేస్తుందని దానిని విరమించాలంటు తాము స్టే తెచ్చుకున్నా వసూలు చేయడం తగదన్నారు. పట్టణ కేంద్రాల్లో చిన్నపాటి నర్సింగ్ హోమ్ ఏర్పాటుకు ఫైర్ సేఫ్టీ నిబంధనలను మార్చాల్సి ఉన్నా దాన్ని అమలు చేయడం లేదన్నారు. వైద్య సమస్యలను తెలియజేసే విధంగా అన్ని రాజకీయ పక్షాలను కలిసి వినతి పత్రం అందిస్తానని వారు చెప్పారు. ఇబ్బంది కలిగించే ఈ నిబంధనల వల్ల చిన్నపాటి ఆసుపత్రుల మనుగడ కష్టంగా ఉందని కళ్యాణ్ చక్రవర్తి, ఏవి సుబ్బారెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అప్న సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్ర రాష్ట్ర నలుమూ లల నుంచి నర్సింగ్ హోమ్ అధినేతలు, వైద్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు జేసి నాయుడు, నేటితో కాల పరిమితి ముగియనున్న పూర్వ అప్న రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పివి మధుసూదనరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి శ్రీనివాస్, వైద్యులు సిహెచ్ పద్మావతి, ఆదినారా యణ, చిట్ల కిరణ్, వివిఎస్ ప్రసాద్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థికే మా మద్దతు



**పి.గన్నవరం, ఏప్రిల్ 1,ఆంధ్ర పత్రిక:** అమలాపురం పార్లమెంటు టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థి జీఎం హరీష్ బాలయోగి పి.గన్నవరం నియోజకవర్గ కూటమి అభ్యర్థి గిడ్డీ సత్యనారాయణని కలిసి, అంబాజీపేటలో తెలుగుదేశం కార్యకర్తలని, నాయకులని ఆయనకు పరిచయం చేసారు. అనంతరం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున పాల్గొని గిడ్డీ సత్యనారాయణకి సంపూర్ణ మద్దతు తెలిపారు, ఆయన గెలుపు కోసం అహర్ని శలు పనిచేస్తామన్నారు.ఈ సందర్భంగా హరీష్ బాలయోగి మాట్లాడుతూ ప్రజల వెంటే ఉంటూ, ప్రజా సమస్య ల పై పోరాడుతున్న కూటమి అభ్యర్థి గిడ్డీ సత్యనారాయణని గెలిపించాలని కోరారు.. ఇదే కృషితో టీడీపీ,జనసేన,బీజేపీ కార్యకర్తలు, నాయకులు కూటమికి గెలుపుకి కలిసి పనిచేయాలన్నారు.

# రాము కార్టూన్‌కి ప్రత్యేక జూరీ అవార్డు

**అమలాపురం, ఏప్రిల్ 1, ఆంధ్ర పత్రిక:** అమలాపురం మండలం బండారులంక గ్రామానికి చెందిన మాడా రాము కార్టూన్ ప్రత్యేక జూరి బహుమతికి ఎంపికయ్యారు నార్త్ పోస్టల్ ఆంధ్ర కార్టూనిస్ట్ ఫోరం విశాఖపట్నం వారి ఆధ్వర్యం లో హాస్య నందం మాసపత్రిక సౌజన్యంతో నిర్వహించిన కార్టూన్ పోటీల్లో ప్రత్యేక జూరీ బహుమతికి ఎంపికయ్యారు. ఈనెల 14వ తేదీన విజయవాడలో బహుమతి ప్రధానం జరుగుతుంది.

# నవోదయ ఎంట్రన్స్‌లో సరస్వతి విద్యార్థిని ఎంపిక



**కోరుకొండ, ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ సరస్వతి విద్యానికేతన్ 8వ తరగతి విద్యార్థిని బత్తి జయశ్రీ నవోద య 9వ తరగతి ఎంట్రన్స్ పరీక్ష వ్రాసి నవోదయలో లాటరల్ ఎంట్రీగా ఎంపికైందని సరస్వతి విద్యానికేతన్ కరెస్పాండంట్ పెనకటి గంగాధరరావు తెలియజేసారు. ప్రతీ సంవత్సరం నవోదయాకు సరస్వతి విద్యార్థిని విద్యా ర్థులు ఎంపికవడం సాధారణంగా జరుగుతుందని అదే విధంగా ఈ సంవత్సరం జయశ్రీ ఈవిజయం సాధించడం చాలా సంతోషాని కలిగించిందని గంగాధర్ తెలిపారు. జయశ్రీను సరస్వతి కరెస్పాండంట్ గంగాధరరావు, ప్రిన్సిపాల్ అను, హెడ్ మిస్ట్రెస్ ప్రభావతి, నరేష్, సునీత, అన్నపూర్ణ, హారిక ,భవాని, భరతుడు తదితర ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## వరుస విజయాలతో
# విల్ పవర్ ప్రభంజనం



**గోకవరం, ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక) :** ఏజెన్సీ ప్రాంత ముఖద్వారం మండల కేంద్రమైన గోకవరంలో నిర్వహిస్తున్న నవోదయ స్కూల్ కి విల్ పవర్ ఇన్స్టిట్యూట్ నుండి ఎంపికైన 6 గురు విద్యార్థినీ విద్యార్థులకు ఆ సంస్థ అధినేత రంధి సత్యనారాయణ అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, ఒక విద్యార్థి ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి, అత్యున్నత స్థితికి, మహోన్నత స్థితికి వెళ్లాలంటే విల్ పవర్ తోనే సాధ్యమని మరోసారి రుజువైందని సత్యనారాయణ అన్నారు. పిల్లల బంగారు భవిష్యత్ కి పునాదులు వేసి వారిని ఎంతో ప్రతిష్టత్మకమైన కేంద్ర ప్రభుత్వ అదీనంలో ఉన్న నవోదయ, సైనిక్, ఇతర పోటీపరీక్షలలో ఉత్తీర్ణత సాధించేందుకు విల్ పవర్ సంస్థ ముందుంటుందని అధినేత తెలిపారు. ఈసంవత్సరం నవోదయలో ఉత్తీర్ణత సాధించిన మా విద్యార్థిని విద్యార్థులు 1. పొలిమేర కౌశిక్( 1141737), 2.ముత్యాల లహరి( 1141329), 3. వరసాల అక్షయ( 1141392), 4. కానుబోయిన సతీష్ చంద్ర( 1141349), 5. పల్లాల ఈషా సాయి శ్రీ రెడ్డి( 1141113), 6. సత్తినేటి కరుణశ్రీ( 1141353) ప్రతిభ చూపించారు. నాలుగు సంవత్సరాలుగా తన కోచింగ్ సెంటర్ నందు ఇప్పటివరకు 80 మంది శిక్షణ పొందితే 20 మంది ప్రతిభ చూపించారని వెల్లడించారు. నవోదయలో అత్యుత్తమ ప్రతిభ సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సంస్థ అధినేత సత్యనారాయణ విద్యార్థులకు అభినందనలు తెలియజేసి హర్షం వెలిబుచ్చారు.

# అంతన్నారు..ఇంతన్నారు..

**ఐఏఎస్ కమిషనర్ వస్తే అవినీతి ఉండదన్నారు.....**

**నగరపాలక ....అంతా డబ్బుతోటే పాలనంటూ ఆరోపణలు...**

**ఫుట్ పాత్ లపైనే వ్యాపారం.... నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్నా**

**అడిగేవారు ఏరీ....**

**రాజమహేంద్రవరం,ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక) :** రాజమండ్రి మున్సిపాలిటీ నుండి రాజమహేంద్రవరం కార్పొరేషన్ కి అప్ గ్రేడ్ గా మారినప్పటికీ అవినీతిని మాత్రం కామన్ అనే ఆరోపణ బలంగా వినిపిస్తున్నాయి .... ఐ.ఏ.ఎస్ స్థాయి అధికారి కమిషనర్ గా వస్తే అవినీతి అనేది ఉండదని సుపరిపాలన అందిస్తారని అందరూ భావించారు. ప్రస్తుతం రాజమండ్రి కమిషనర్ గా ఒక ఐ.ఏ.ఎస్ స్థాయి అధికారి వచ్చినప్పటికీ అవినీతి మాత్రం కొనసాగుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి నిదర్శనమే రాజమండ్రిలో అనధికార కట్టడాలు, అక్రమ భవనాలు, వీటికి తోడు పాదచారులు నడిచే(ఫుట్ పాత్) నడకదారి లో యదేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా షాపులు, బడ్డీ కొట్టు లు వెలుస్తున్నా అడిగే నాధుడే లేకుండా పోయారంటే నగరపాలక సంస్థలో రెవెన్యూ అధికారులు పనితీరు, ఉదాసీనత, కమిషనర్ పర్యవేక్షణ ఏ స్థాయిలో ఉందో స్పష్టమౌతుంది. ఇటీవలే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి గేటు ఎదురుగా సెంటర్ జైల్ ని ఆనుకుని ఉన్న ఫుట్ పాత్ పై ఒక షాప్ ని ఏర్పాటు చేశారు. అలాగే నందం గనిరాజు జంక్షన్ నుంచి ఉమెన్స్ కాలేజీకి వెళ్లే మార్గంలో మాజీ రుడా చైర్మన్, ప్రస్తుత రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ అయిన షర్మిల ఇంటి కి ఎదురుగా ఒక షాపును కూడా ఏర్పాటు చేశారు. అయితే ఈ షాపులు ఏ నిబంధనలు మేరకు ఎవరికి అనుమతులు ఇచ్చారు, ఎవరు ఏర్పాటు చేశారు అన్న విషయాన్ని కూడా అధికారులు చెప్పలేని పరిస్థితిలో ఉన్నారంటే నగరపాలక సంస్థ అధికారుల నిర్లక్ష్య వైఖరి, ఉదాసీనత ఏ స్థాయిలో ఉన్న అర్థమవుతుంది. అలాగే పుష్కర్ కేఫ్. పేరిట స్థానిక పుష్కర్ ఘాట్ వద్ద, స్థానిక సంహిత కళాశాల వద్ద అలాగే కోటిపల్లి బస్టాండ్ వద్ద అనేక షాపులు ( బడ్డి కొట్లు) నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసినా నగర పాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవనే చెప్పాలి. ఇదే విషయంపై నగరపాలక సంస్థలోని ఒక రెవెన్యూ అధికారిని వివరణ కోరగా పుష్కర ఘాట్ లో పుష్కర కేఫ్ అనే షాపుని గుబ్బల కుమార్ (పుష్కరకుమార్) అనే వ్యక్తికి కేటాయించాం అని, మిగతా షాపులు అయితే ఎవరికి ఇచ్చారనేది తమకు తెలియదని నీళ్లు నమిలారు. పాదచార్లు నడిచేందుకు, నగర సుందరీకరణలో భాగంగాను లక్షలాది రూపాయలు వ్యయంతో నిర్మించిన ఫుట్‌పాత్‌లపై నిబంధనలకు విరుద్ధంగా షాపులు ఏర్పాటుచేస్తుంటే నగరపాలక సంస్థ అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. షాపు ఏర్పాటు చేసిన వారి నుండి లక్షలాది రూపాయలు ముడుపులు తీసుకున్న కారణంగానే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని నగరవాసుల బహిరంగంగా ఆరోపిస్తున్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ఎవరికైనా ఏదైనా షాపు కేటాయిస్తే తప్పనిసరిగా నిబంధనలను పాటించాల్సి ఉంది. అలాగే పేపర్ ప్రకటన అనంతరం టెండర్లు పిలిచి బహిరంగంగానే కేటాయింపు జరుపుతుంది. అయితే దీనికి భిన్నంగా అధికారులకు ముడుపులు చెల్లించి ప్రభుత్వ స్థలంలో కొందరు ఇష్టారాజ్యంగా షాపులు ఏర్పాటు చేయడంతో అధికారులు కూడా కిమ్మనకుండా, చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థలో షాపులపై పూర్తిస్థాయి విచారణ నిర్వహిస్తే అధికారుల భాగోతం బయటపడుతుందని నగరవాసులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు... అలాగే నగరంలో షాపులు కేటాయింపు కూడా లోపు భూయిష్టంగానే ఉన్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఒకరికి ఒక షాపు మాత్రమే కేటాయించాలని నిబంధన ఉన్నప్పటికీ నగరంలో పలుచోట్ల అనేక షాపులు ఒకే వ్యక్తి పేరు మీద ఉండడం కూడా పలు అనుమానాలకు దారితీస్తుంది.

ఒక షాపు లీజుకు తీసుకొని మూడు షాపులుగా సబ్ డివిజన్ చేసి సబ్‌లీజ్‌లకు ఇచ్చిన ఘనుడు.....

ఈట్ స్ట్రీట్ షాపుల కేటాయింపులోనూ నగరపాలక సంస్థ అధికారుల చేత వాడటం ఏస్థాయిలో ఉందో స్పష్టం అవుతుంది. ఒక ప్రబుద్ధుడు ఈట్‌స్ట్రీట్ లో ఒక షాపునీ లీజికి తీసుకున్నాడు. అయితే అధికారులు కళ్ళుగప్పి అదే షాప్ ని మూడు చిన్నషాపులుగా విభజించి ముగ్గురికి సబ్ లీజ్ కి ఇచ్చాడు... నగరపాలక సంస్థ రెవిన్యూ అధికారులు అతను వద్దకు అద్దె వసూలుకు వెళ్లే సమయంలో మూడు షాపులు చూసి అవాక్కయ్యారు. మూడు షాపులకి అద్దె చెల్లించాలంటూ అధికారుల ఆదేశాలు జారీ చేశారు. అయితే సదర అద్దెకు తీసుకున్న వ్యక్తి తను ఒక షాపుకే అద్దె చెల్లిస్తానంటూ పట్టు బట్టాడు. కనీసం రెండు షాపులకైనా మీరు అద్దె చెల్లించాలంటూ నగరపాలక సంస్థ అధికారులు సూచించడంతోనూ రాజకీయ ఒత్తిళ్ల కారణంగా అతని వద్ద నుంచి రెండు షాపులకి అద్దె వసూలు చేయడానికి అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఒక షాపు లీజ్ తీసుకుని మూడు షాపులుగా విభజించడమే తప్పని తెలిసినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోగా రెండు షాపులు అద్దె చెల్లించండి అని సలహా ఇవ్వడం కూడా నగరపాలక సంస్థలోని రెవెన్యూ అధికారుల చేతివాటం ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతుంది.

**అక్రమ కట్టడాల పై చర్యలేవి..:** నగరపాలక సంస్థలో వందలాదిగా అక్రమ కట్టడాలు అనధికార భవనాలు నిర్మాణాలను చేపడుతున్న నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. గతంలో ఇదే కమిషనర్ అక్రమ కట్టడాలపై కూడా జులిపిస్తామంటూ ఆర్భాటంగా ప్రకటించారు. దీనిలో భాగంగానే ఒకటి రెండు కట్టడాలపై కూల్చే చర్యలు చేపడుతున్నట్లు యాక్షన్ చేసి ఫోటోలు పేపర్లకు విడుదల చేశారు. అనంతరం సైలెంట్ అయ్యారు. ఆ తరువాత నగరంలో ఏఒక్క అక్రమ కట్టడంపైనా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవనేచెప్పాలి. ఒక ఐఏఎస్ స్థాయి అధికారైన కమిషనర్ కూడా ఒత్తిళ్లకు లోనయ్యి అక్రమ కట్టడాలపై చర్యలను తీసుకోకుండా వెనక్కి తగ్గాల్సిన పరిస్థితి నెలకొంది. భవన యజమానుల నుండి నగరపాలక సంస్థలోని అధికారులు ముడుపులు తీసుకున్నారా అనే సందేహం కూడా నగరవాసుల్లో కలుగుతుంది. ఇప్పటికైనా నగరపాలక సంస్థలోని ఉన్నతాధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు తనపై వచ్చే ఆరోపణలను నిజం కాదని నిరూపించేందుకు అయినా అక్రమ కట్టడాలు అనధికార భవనాలపై చర్యలు చేపడతారో లేదో వేచి చూడాల్సిందే.

### పురం మున్సిపల్ కార్యాలయంలో

# గుత్తేదారుల ఆందోళన..

– బిల్లులు ఇవ్వకపోవడంతో ఫర్నిచర్ ధ్వంసం..

–కమిషనర్ హామీతో శాంతించిన గుత్తేదారులు



**హిందూపురం, ఏప్రిల్ 1 (ఆంధ్ర పత్రిక):** హిందూపురం పురపాలక సంఘంలో గుత్తేదారులు ఆందోళనకు దిగారు. పురపాలక సంఘ వ్యాప్తంగా తాము చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల ను సిఎఫ్ఎం.ఎస్‌లో అప్ లోడ్ చేయడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రూ. కోట్లల్లో బిల్లుల చెల్లింపు నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆందోళనకు అధికారులు పట్టించుకోకపోవడంతో సహనం కోల్పోయిన గుత్తేదారులు మున్సిపల్ కార్యాలయంలోని అకౌం టెంట్ గదిలోకి దూసుకెళ్లి గది కిటికీ అద్దాలు, టేబుల్ మీద ఉన్న అద్దం, ఫర్నిచర్ తో పాటు కంప్యూటర్ మానిటర్ సైతం పగలు కొట్టారు. ఆందోళన ఉధృతం కావడంతో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి పోలీసులకు సమాచారం అందించారు. వారు వెంటనే రంగంలోకి దిగి ఆందోళన చేస్తున్న గుత్తేదారులకు నచ్చజెప్పి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి వద్దకు తీసుకెళ్లారు. గత 8 నెలలు నుంచి చేసిన అభివృద్ధి పనులకు సంబందించిన బిల్లులను మున్సిపల్ కార్యలయంలోని అకౌంట్స్, ఫ్రీ ఆడిట్ అధికారులు సకాలంలో సిఎఫ్ఎంఎస్ లో అప్లోడ్ చేయకపోవడంతో తమకు బిల్లులు ఆర్థిక సంవత్సరం ముగిసిన రాలేదని ఆగ్రహించి సోమవారం మున్సిపల్ కార్యలయంలో గుత్తేదారులు ఆందోళన చేసి, అకౌంట్స్ విభాగంలో ఫర్నిచర్స్ ధ్వంసం చేసి, గదికి తాళం వేసి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా గుత్తేదారులు ప్రభాకర్, బాలాజిలు మాట్లాడుతు పురపా లక సంఘంలో 15 మంది గుత్తేదారులు గత 8 నెలల కాలంగా అప్పులు చేసి దాదాపు రూ.3కోట్ల అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. చేసిన పనులకు 3 బిల్లులు చెల్లించాలని కోరుతున్న ప్పటికి అకౌంట్స్ విభాగం వారు ఒకరిపై ఒకరు వేసుకుంటు నిర్లక్ష్యంగా వ్యవహరించాడన్నారు. చేసిన అన్ని పనులకు బిల్లులు చేయాలేదని, కేవలం రూ.1.24 కోట్ల బిల్లులు మాత్రమే. సిఎఫ్ఎంఎస్లో అప్లోడ్ చేశారు. ఇంకా దాదాపు రూ. 2కోట్ల వరకు చేసిన పనులకు బిల్లులు అప్లోడ్ చేయాలేదన్నారు. అప్లోడ్ చేసిన బిల్లులను సైతం ఫ్రీ ఆడిట్లో విధులు నిర్వహిస్తున్న రవి శంకర్ తనకు మాముళ్లు ఇవ్వలేదని, అప్రూవ్ చేయక పోవడంతో అవి సైతం నిలచిపోవడం జరిగిందన్నారు. తాము ఏదో మిగులుతుందని అప్పులు చేసి మరి అభివృద్ధి పనులు చేశామని, మార్చి నెలలో అన్ని బిల్లులు వస్తాయని, ఎప్రిల్ లో చెల్లించాల్సిన అప్పులను చెల్లిస్తామని అందరికి చెప్పడం జరిదగిందన్నారు. ఒక్క బిల్లు సిఎఫ్ఎంఎస్లో అప్లోడ్ కాక పోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి తన చాంబర్లో గుత్తేదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తేదారులు కమిషనర్ తో మాట్లాడుతు గత ఎన్నో సంవత్సరాలుగా మున్సిపల్ పరధిలో కోట్లాది రూపాయాల అభివృద్ధి పనులు చేశాము. గతంలో ఎప్పుడు లేని విధంగా అకౌంటెడ్, ఫ్రీ ఆడిట్ అధికారులు తమ బిల్లుల విషయంలో నిర్లక్ష్యం చేయడంతో కడుపు కాలి తిరగబడ్డమన్నారు. ఇంత జరుగుతున్న తన దృష్టికి ఎందుకు తీసుకు కాలేదని కమిషనర్ అడిగితే, ప్రతి రోజు అకౌంట్, ఫ్రీ ఆడిట్ అధికారులు మేము చేస్తామని చెప్పడంతో మీ దృష్టికి తీసుకురాలేదు, కమిషన్ కోసం ఇలా చేస్తారని ఊహించలేదన్నారు. అన్ని మున్సిపల్ కార్యాలయాల్లో అకౌంట్ విభాగం వారు ఫ్రీ ఆడిట్ అధికారులను కలిసి బిల్లులు చేస్తుంటే... ఇక్కడ మాత్రం చేయడం లేదు. ఉగాది, రంజాన్ పండుగలు ఉన్నాయి. కార్మికులకు డబ్బులు ఇవ్వాలి ఎక్కడి నుంచి తీసుకోచ్చి ఇవ్వాలన్నారు. సమస్యను సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలి. కార్యాలయం పై దాడి చేయడం వల్ల బిల్లులు వస్తాయా... సి ఎఫ్. ఎం.ఎస్ క్లోజ్ అయినా అనంతరం సమస్యను మా దృష్టికి తీసుకొచ్చారు. పరిష్కారం చూపక ముందే ఇలా చేయడం తగదని కమిషనర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పురపాలక సంఘాల్లో బిల్లులు మంజురైనా ఇక్కడ మాత్రం ఫ్రీ అడిట్ అధికారి రవి శంకర్ నిర్లక్ష్యం వల్ల అందరం రోడ్డునా పడ్డానని... రవి శంకర్ ఉంటే తాము అభివృద్ధి పనులు చేయలేమ న్నారు. ఏడు నెలల నుంచి బిల్లులు మంజూరు కాలేదని ప్రతిరోజు అకౌంట్స్ విభాగానికి వెళ్లి సమస్యలు వివరిస్తున్నప్పటికీ చేద్దాం చూద్దామన్నారు తప్ప పరిష్కరించలేదని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారితే తమ బిల్లులు మంజూరు కాక పోతే ఎవరు భాధ్యత వహిస్తారని కమిషనర్ ను గుత్తేదారులు అడిగారు. ఇకపై ఇలాంటి తప్పిదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని, ఇప్పటి వరకు చేసిన పనులకు బిల్లులు మంజూరు అయ్యే విధంగా తాము చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా ఇంజనీరింగ్ విభాగం అధికారులు అకౌంట్స్ విభాగా నికి పంపించే ప్రతి ఫైలు రిజిస్టర్ మైంటైన్ చేయాలి. అకౌంట్ విభాగం వారు రెండు రోజుల్లో వాటిని పరిష్కరించాలి. బిల్లులకు తగిన ఆధారాలు లేకపోతే వెనక్కి అయినా పంపే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దీంతో పాటు ఫ్రీ ఆడిట్ అధికారిపై వారి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. దీంతో గుత్తేదారులు శాంతించి వెనక్కి వచ్చారు. అయితే ఫర్నిచర్ ధ్వంసం పై కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి వివరణ కోరగ జరిగిన సంఘటనపై పరిశీలించి వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు.

### పన్నుల వసూళ్లలో

## అమలాపురం అగ్ర స్థానం..



**అమలాపురం, ఏప్రిల్ 1 ఆంధ్ర పత్రిక :** పన్నుల వసూళ్లలో అమలాపురం మున్సిపాలిటీ అగ్ర స్థానంలో నిలిచిందని కమిషనర్ మనోహర్ అన్నారు. 85.1శాతం ఇంటి పన్నుల వసూళ్లతో జిల్లాలో అమలాపురం పురపాలక సంఘం ప్రథమ స్థానం దక్కించుకుందన్నారు. గత మూడు సంవత్సరాల నుండి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో అమలాపురం నిలవడం విశేషం అన్నారు. ప్రభుత్వం వడ్డీ మాఫీ ప్రకటించిన తరువాత గల నెల రోజులలో మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది అహర్నిశలు శ్రమించి ప్రజలలో అవగాహన కల్పించడంతో 85% పట్టణ ప్రజల పన్నులు చెల్లించారన్నారు. రెవెన్యూ అధికారి శివాజీ ఆధ్వర్యంలో ఆర్.ఐలు పల్లి వెంకటేశ్వరరావు, పి.రాహుల్,15 సచివాలయాలు ఆడ్మిన్ సెక్రటరీలు స్వయంగా పన్నుదారుల ఇళ్ళకు, వ్యాపార సంస్థలకు వెళ్ళి పన్ను రాయితీపై ఆవగాహన కల్పించి ఈ ప్రగతి సాధించారన్నారు. సిబ్బంది ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలపై దృష్టి సారించాలి



**కాకినాడ, ఏప్రిల్ 1(ఆంధ్ర పత్రిక):** కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు చాలా ఎక్కువ గా ఉన్నాయని వాటి పరిష్కారం కొరకు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ జే నివాస్ను జిల్లా యువజన సంఘాల కార్యదర్శి గేదెల శ్రీనివాస్ వినతి పత్రం ద్వారా కోరారు. కాకినాడ జిల్లాకు కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన నివాస్కు సోమవా రం పుష్పగుచ్చాలిచ్చి శ్రీనివాస్ అభినం దనలు తెలిపారు. కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో రోగుల కు వైద్య సేవలు, వివిధ రకాల సౌకర్యాలు చాలా వరకు అందటం లేదన్నారు. ఈ సందర్భంగా నివాస్కు గేదెల అభినందనలు తెలిపారు.

## కనకరాజుకు ఎమ్మెల్యే జక్కంపూడి పరామర్శ



**కోరుకొండ, ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక) :** రాజా నగరం నియోజకవర్గంలో ఇటీవల కాలంలో మృతి చెందిన వారి యొక్క కుటుంబ సభ్యులను నేడు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సోమవారం పరామర్శించి ప్రగడ సానుభూతిని తెలియజేశారు. కోరుకొండ మండలం కోటి గ్రామంలో కోరుకొండ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ అడపా కనకరాజు తల్లి గంగరాజు ఇటీవల కాలం లో మృతి చెందడంతో అడపా కనకరాజును, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా కోరుకొండ రాజానగరం మండలాల్లో పలు కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచి వెంటపాటి దుర్గారావు, పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## నేడు సీఎం జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్ర

**చౌడేపల్లి,ఏప్రిల్ 01(ఆంధ్రపత్రిక) :** త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికలు వైసీపీ శ్రేణులను సమా యత్తం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాయలసీమ జిల్లాల్లో బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు.ఈ నేపథ్యంలో పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లెలో రేపు అనగా మంగళవారం బస్సు యాత్ర జరుగనున్నదని స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వైసీపి నాయకులు మాట్లాడుతూ సీఎం జగన్ బస్సు యాత్రకు పటిష్ట ఏర్పాటు చేశామని,రోడ్డు షోకు అడ్డుగా ఉండే కొమ్మలను తొలగించడం జరిగిందన్నారు.జగన్మోహన్ రెడ్డిని చూసేందుకు వచ్చే ప్రజల కోసం ఇరువైపులా భారీ కేడ్లు ఏర్పాటు చేశామన్నారు.ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న బస్సు యాత్రకు మండలం లోని వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

## జగన్మోహన్ రెడ్డి రాకతో ట్రాఫిక్ మళ్లింపు..

**సోమల, ఏప్రిల్ 1 ఆంధ్ర పత్రిక:** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని సోమల (మం) జగన్మోహన్ రెడ్డి మదనపల్లిలో2 .4. 24 వతేది న సిద్ధం సభ లో పాల్గొంటరు. సిద్ధం మహా సభ ముగిసిన అనంతరం సదుం మండలం లో ని అమ్మగారి పల్లి లో బస చేస్తున్నారు. ఈసందర్భంగా పుంగనూరు నుండి తిరుపతి కి పోవు ఆర్.టి.సి.బస్ ల ను పై అధికారులు ఆదేశాల మేరకు దారి మళ్లించి నట్లు సోమల ఎస్.ఐ.నరసింహులు తెలిపారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ పుంగనూరు ,చౌడేపల్లి నుండి డాం వద్ద నుండి మేటిమంద దారిలో కందూరు కలికిరి లో కలిసే విదంగాపై అధికారులు రూట్ మ్యాప్ ను 3.4.24 వ తేదీ వరకు అమలులో ఉంటుందని తెలిపారు. అలాగే తిరుపతి నుండి పుంగనూరు కు రాగల వాహనాలు ను కల్లూరు నుండి బూరగ మంద నుండి చీకల చెను ,నంజంపేట నుండి సోమల కు దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి 3.4.24 వతేది న పులిచర్ల (మం) కల్లూరు వరకు రోడ్ షో లో పాల్గొని వెల్లువరకు ఈ ట్రాఫిక్ ఆంక్షలు అమలు లో ఉంటాయని తెలిపారు. ప్రజలు ఈ రోజుల లో అధికారులు కు సహాయ సహకారాలు అందించాలని అధికారులు కోరారు.

## వైకల్యం అభివృద్ధికి ఆటంకం కారాదు



**శ్రీకాళహస్తి ఏప్రిల్ 1 (ఆంధ్ర పత్రిక) :** వైకల్యం అభివృద్ధికి ఆటంకం కారాదని శ్రీకాళహస్తికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలోని బ్రైట్ కేర్ రిహాబిలిటేషన్ సెంటర్ నందు సోమవారం మొదటి వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ బుద్ధి మాంద్యం కలిగిన పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలన్నారు. వీరికి వ్యాయామంతో పాటు చదువుకునేందుకు కావలసిన వసతులను కల్పించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది బుద్ధి మాన్యం కలిగిన వారు, అంగ వైకల్యం కలిగిన వారు ఎన్నో అద్భుతాలు సృష్టించి చరిత్రపుటల్లో నిలిచినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్పీచ్ తెరపిస్ట్ కే. సూర్య వెంకట సాయి దంత వైద్యులు శివ ప్రసాద్ , చార్టర్డ్ అకౌంటెంట్ శశి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### బిసిల ఆత్మగౌరవం నినాదంతో

## తెలుగుదేశం పార్టీ పుట్టింది



**హిందూపురం, ఏప్రిల్ 1 (ఆంధ్ర పత్రిక) :** బిసిల ఓట్లతో గద్దెనెక్కిన జగన్ మోహన్ రెడ్డి బిసిలను అభివృద్ధి చేయకుండా వెన్నుపోటు పొడిచారని తెలుగుదేశం పార్టీ బిసి నాయకులు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని పాండురంగ నగర్ లోని కనకదాసు కల్యాణ మండపంలో జయహో బిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ బిసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిసి నాయకులు మాట్లాడుతూ బీసీలు అంటే బలహీనులు కాదని బలవంతులని, బీసీల ద్రోహి జగన్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెద్ద ఎత్తున బీసీలకు గతం కన్నా ఎక్కువ సముచిత స్థానం కల్పిస్తామని అదేవిధంగా బీసీలకు అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీనేనన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే బీసీ లకు గుర్తింపు వచ్చిందన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే 34 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లను 24 శాతానికి చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 10 శాతం రిజర్వేషన్లు తగ్గించారన్నారు. వెనుకబడిన వర్గాలను ముందుకు తీసుకొచ్చింది తెలుగుదేశం పార్టీ, బీసీలను ఆర్థికంగా పైకి తీసుకురావడానికి కృషి చేసింది తెలుగుదేశం పార్టీనన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి బీసీలు అంతా ఏకమైవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జెవిఎస్ అనిల్ కుమార్, డిఈ రమేష్, బేవనహల్లి ఆనంద్, దుర్గా నవీన్, శివ, అమర్, రాఘవేంద్ర భారీ ఎత్తున బీసీ నాయకులు పాల్గొన్నారు.

### మృత్యుంజయేశ్వర స్వామి ఆలయంలో

## పూజలు,అభిషేకాలు



**చౌడేపల్లి,ఏప్రిల్ 01(ఆంధ్రపత్రిక):** పుంగనూరు నియోజక వర్గం,చౌడేపల్లెలో వెలసిన శ్రీఅభీష్ట మృత్యుంజ యేశ్వర స్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రతి సోమవారం ఆలయంలో శాస్త్రో క్తంగా పూజలు, అభిషేకాలు నిర్వహిస్తామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకోవడం ఆనవా యితీ అన్నారు. అభిషేకాలు చేయదలుచుకునేవారు ముందు గానే అందుకు రుసుము చెల్లించి రసీదు తీసుకోవాలన్నారు.శ్రీఅభీష్ట మృత్యుంజయేశ్వర స్వామిని దర్శిం చుకుంటే ఎంతో మేలు జరుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసమన్నారు.ఇందులో భాగంగా స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఘనంగా ఇంటింటి ప్రచార కార్యక్రమం



**పాలసముద్రం మండలం,ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక) :** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం, పాల సముద్రం మండలం, వన దుర్గాపురం పంచాయతీ నందు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు, మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీ డాక్టర్ వివిఎం థామస్, చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాద్ రావు, నియోజకవర్గ పరిశీలకులు రవి ప్రకాష్ ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచార కార్యక్రమం మరియు శంఖారావం సూపర్ సిక్స్ నమోదు కార్యక్రమాన్ని యూనిట్ ఇంచార్జ్ ఎం వాసు నాయుడు సహకారంతో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శేఖర్ రాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అరుల్ నాదన్, బూత్ కన్వీనర్ సాయిరాం ప్రసాద్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు రాజు, పాలసముద్రం పంచాయతీ పార్టీ అధ్యక్షులు రాఘవన్ మండల ఐటీడీపి అధ్యక్షులు నాగరాజు, నియోజక వర్గ యువత కార్యనిర్వాహ కార్యదర్శి హేమాద్రి, నియోజకవర్గ యువత కార్యవర్గ కార్యదర్శి తంగరాజు, సుధాకర్, పురుషోత్తం మండల మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, ఎస్ ఆర్ ఆర్ కండీగ దళిత దళం కెప్టెన్ సీమాన్, పంచాయతీ సీనియర్ నాయకులు వరదరాజు, రామకృష్ణంరాజు, పట్టాభి, మోహన్ రాజు,శేఖర్ రాజు, సుబ్రహ్మణ్యం మందడి తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### అగ్నిప్రమాద బాధితులకు

## నిత్యావసర సరుకుల పంపిణీ



**అయినవిల్లి, ఏప్రిల్ 1, ఆంధ్ర పత్రిక:** వెలువలపల్లిలో అగ్నప్రమాదం ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అయినవిల్లి మండలం వెలువలపల్లి గ్రామంలో తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో బూల కృష్ణ మూర్తి కుటుంబం నిరాశ్రయులైయ్యారు. గ్రామస్తులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో మంటలను అదుపు చేశారు. బాధితులు కట్టు బట్టలతో మిగిలారు.

అగ్ని ప్రమాద బాదితులకు నిత్యావసర వస్తువుల అందజేతా...

అయినవిల్లి...మండలంలోని వెలువలపల్లి గ్రామంలో ఇటివలే బూల కృష్ణమూర్తికి చేందిన తాటకు ఇల్లు అగ్ని అహుతి అయ్యింది దింతో వారి కుటుంబం కట్టుబట్టలతో మిగిలింది ఈవిషయన్ని తెలుసుకున్న ఎపి.ఎస్సీ వెల్ఫేర్ అసోషియన్ అయినవిల్లి మండలశాఖ అద్వర్యంలో సోమవారం అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్సీ వేల్ఫేర్ అసోషియేషన్ డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ నేరెడిమిల్లి సత్య నారాయణ,జనిపెళ్ల భీమారావు, సభ్యులు వార సునీల్ కుమార్, ఈవీవీ సత్యనారాయణ, కుసుమ సురేష్, గుమ్మడి వెంకట్ తదితరలు పాల్గొన్నారు ఆర్దికంగా సహకరించిన, ఈకార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పేలిన ఆయిల్ ట్యాంకర్.. ఇద్దరు మృతి

**కాకినాడ,ఏప్రిల్ 01, ఆంధ్ర పత్రిక :** ఖాళీగా ఉన్న ఆయిల్ ట్యాంకర్ పేలడంతో ఇద్దరు మృతిచెందిన ఘటన కాకినాడ జిల్లాలో ఈరోజు చోటుచేసుకుంది.కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడి శివారుకు మరమ్మతుల కోసం ఆయిల్ ట్యాంకర్‌ను తీసుకొచ్చారు. వెల్డింగ్ చేస్తుండగా ఒక్కసారిగా ట్యాంకర్ పేలింది.ఈ ఘటనలో కత్తిపూడికి చెందిన కొచ్చెర్ల ప్రభాకర్ (38), బూరా సోమరాజు (39) మృతిచెందారు. స్థానికుల సమాచారంతో పోలీసుల ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు.వేడి తీవ్రతకు ట్యాంకర్ పేలి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుల కుటుంబీకులు అక్కడికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు.

## ఆలయాల అభివృద్ధి ద్యేయం



**గోకవరం, ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక) :** దేవాలయాల అభివృద్దే ద్యేయంగా ముందుకు వెళుతున్నట్లు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ, రామసేన వ్యవస్థాపక అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ, దేవాలయాలలో నిత్యం పూజలు జరిగే విధంగా అనేక కార్యక్రమా లు జరుపుతున్నట్లు, దానిలో భాగంగా గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామంలో శ్రీ శ్రీ పట్టాభి సీతారామచంద్రమూర్తి దేవాలయం అభివృద్ధి పనులలో భాగంగా రంగులు వేయించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, వల్లూరి జగన్నాద్ రావు శర్మ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల వైకల్యత్వ నిర్ధారణ పరీక్షా శిబిరం ఏర్పాటు



**కోరుకొండ, ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు సమగ్రశిక్ష జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎస్. సుభాషిణి ఆధ్వర్యంలో ఏప్రిల్ మూడవ తేదిన దివ్యాంగుల వైకల్యత్వ నిర్ధారణ పరీక్ష శిబిరం ఏర్పాటు చేయుచున్నట్లు మండల విద్యాశాఖాధికారి టి. కుశలవదొర తెలిపారు. నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో నిర్ధారణ పరీక్షలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, వైకల్య నిర్ధారణ పరీక్షలతో పాటు సదరం సర్టిఫికెట్ స్లాట్ కేటాయించడంలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. శిబిరానికి హాజరైన దివ్యాంగులకు ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరుగుతుందని, రాజానగరం నియోజ కవర్గంలో రాజానగరం, కోరుకొండ, సీతానగరం మండలాలతో పాటు గోకవరం, రంగంపేట మండలంలో ఉన్నవారికి కూడా ఇక్కడే నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని, అంతేకాకుండా సదరం స్లాట్ బుకింగ్ కొరకు ఆన్లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకొనుటకు ఎప్రిల్ నాలుగో తేది నుండి జూన్ వరకు కొత్త బుకింగులు ప్రారంభమవుతాయని ఈఅవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు.

## అభివృద్ధిలో ముమ్మిడివరం అగ్రఫలంలో నిలుపుతా..



**ముమ్మిడివరం, ఏప్రిల్ 1, ఆంధ్ర పత్రిక:** గడచిన అయిదేళ్ల కాలంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ముమ్మిడివరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపథం లో నిలిపేందుకు శక్తివం చన లేకుండా కృషిచేస్తానని ముమ్మిడివరం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు అన్నారు. సోమవారం ముమ్మిడివరం నియోజకవర్గంలోని అనా తవరం గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా సుబ్బరాజుకు ప్రతీ గ్రామంలోనూ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గతంలో ఆయన ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో సుబ్బరాజు చేసిన అభివృద్ధిని గుర్తుచేసి తమ ఓటు మీకే అంటూ హామీ ఇచ్చారు. ఈసందర్బంగా సుబ్బరాజు మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనలో అభివృద్ధి అనేదే లేకుండా పోయిందని, సంక్షేమ పథకాలు పేరుతో ఓ చేత్తో ఇస్తూ మరో చేత్తో విపరీతంగా ధరలు పెంచి అయినకాడికి దోచుకుంటు న్నారన్నారు. ఈ అవినీతి, అరాచక పాలన అంతమొందించి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ సుపరిపాలన కావాలంటే అంతా సైకిల్ గుర్తుకు ఓటువేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చెల్లి వివేకానంద,గుత్తుల సాయి, గోలకోటి దొరబాబు, అర్ధాని శ్రీనివాసరావు,చెల్లి అశోక్, పొద్దోకు నారాయణరావు ,తాడి నరసింహారావు ,దాట్ల పృధ్వీరాజు, దొమ్మేటి రమణ కుమార్ ,చిక్కాల అంజిబాబు ,మిమ్మితి చిరంజీవి, కురసాల శివబాబు, గొల్లపల్లి గోపి, పిల్లి నాగరాజు, పేరిచర్ల సురేష్ రాజు, గుబ్బల తాతబ్బాయి, వాసంశెట్టి పట్టాభి రామయ్య, పెయ్యల వెంకటరమణ ,వాసంశెట్టి స్వామి, మునుకోటి ఏసుబాబు ఏళ్ల ఉదయ్, దగ్గేటి శ్రీనివాస్ ,మునుకోటి జాజి, కుంచె శ్రీను, చెల్లి శ్రీను, కడలి శ్రీను ,సుధా శ్రీను, అందె శ్రీను ,వినకొండ నాగబాబు, వలవల శ్రీను, బొక్క రుక్మిణి, ముమ్మిడివరపు వరలక్ష్మి, కుడుపూడి మల్లేశ్వరి,దున్నాల నాగమణి, గిడ్డి రత్నశ్రీ, రెడ్డి సుబ్బారావు, కాశి లాజర్ , తొత్రముడి జ్యోతి బాబు, బూరుగు కళ్యాణ్ , నీతిపూడి వంశీ, వాలియా బాబా,మొదలగు వారు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టులను ఆకస్మికంగా
# తనిఖీ చేసిన ఆర్‌డీవో భవానీ శంకర్



**విజయవాడ, ఏప్రిల్ 1 (ఆంధ్ర పత్రిక):** ప్రస్తుతం జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లో ఉన్న నేపథ్యంలో సోమవారం విజయవాడ ఆర్‌డీవో, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఆర్‌వో బీహెచ్ భవానీ శంకర్ వివిధ చెక్‌పోస్టులను ఆకస్మికంగా సందర్శించారు. వారధి, ఆటోనగర్, రామవరప్పాడు రింగ్ చెక్‌పోస్టులను పరిశీలించి తనిఖీలు జరుగుతున్న తీరును పరిశీలించారు. అక్రమంగా నగదు, మద్యం, విలువైన లోహాలు వంటి వాటి రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు సిబ్బంది నిరంతర నిఘా, అప్రమత్తతతో వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆర్‌డీవో భవానీ శంకర్ సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ఎంసీసీ బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎస్ఎంఎస్) పటిష్ట అమలుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల అధికారులు కృషిచేయాలని ఆర్‌డీవో భవానీ శంకర్ సూచించారు. ఆర్‌డీవోతో పాటు పోలీస్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

# వైఎస్సార్సీపీ పాలనలో ప్రతి ఇంటా సంతోషం..



**హిందూపురం, ఏప్రిల్ 1 (ఆంధ్ర పత్రిక):** వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలనలో రాష్టంలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉందని.. సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హిందూపురం రూరల్ మండలం గోళ్ళాపురం,గుడ్డంపల్లి గ్రామాలలో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, వైస్సార్సీపీ నాయకురాలు మధుమతి రెడ్డిలు పాల్గొని ప్రచారం చేపట్టారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి మీ ఇంటి ఆడ బిడ్డగా వస్తున్నాని ఒక్కసారి ఆధరించాలని దీపిక ఓటర్లను కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హిందూపురంలో 40 ఏళ్ళ నుంచి టిడిపి పార్టీ అధికారంలో ఉందని అభివృద్ధి ఏమి జరగలేదన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా బాలకృష్ణ గెలిచి హైదరాబాదులో ఉంటున్నారు. ఎప్పుడు అందుబాటులోనే ఉండరని నేను ఇక్కడ లోకల్ వ్యక్తి, మీకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ఎల్లప్పుడూ మీకు హిందూపురంలోనే అందుబాటులో ఉంటానాని ఆమె అన్నారు. ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రి జగనన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు జనరంజక పాలన అందించారన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరిగిందన్నారు. కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని అందించారని తెలిపారు. మరోసారి వైఎస్సార్సీపీని గెలిపించాలని కోరారు. అబద్ధపు హామీలు ఇచ్చే టీడీపీ కూటమి చెప్పే మాటలను... ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తోన్న వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జగనన్న మరోసారి ముఖ్యమంత్రి అవుతారని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారని జోష్యం చెప్పారు. జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమమే హిందూపురంలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే, ఎంపీలను గెలిపిస్తుందన్నారు.పిల్లల చదువు కోసం అమ్మ ఒడి పథకం, రైతుల కోసం వైయస్సార్ రైతు భరోసా పథకం, వృద్ధులు, వికలాంగులకు 1వ తారీకున సూర్యుడు ఉదయించక ముందే ఇంటి వద్దకే వాలంటీర్ల ద్వారా రూ. 3000 రూపాయల పెన్షన్, మహిళల కోసం వైయస్సార్ చేయూత ఈ బీసీ నేస్తం, వైయస్సార్ ఆసరా పథకాలు అందించారన్నారు. కావున ఈ సారి 2024లో జరుగు ఎన్నికలలో మహిళలకు పెద్దపీట వేస్తూ హిందూపురం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈసారి వైఎస్ఆర్సిపి తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా దీపికను, ఎంపీ అభ్యర్థిగా బోయ శాంతమ్మను నిలబెట్టడం జరిగిందని కావున ప్రజలు అత్యంత మెజారిటీతో ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## హెచ్ సి ఎల్ జిగ్సా
# ఐదవ ఎడిషన్‌ని ప్రకటించింది

HCL JIGSAW
The Unpuzzle Platform

**విజయవాడ, ఏప్రిల్ 1 (ఆంధ్ర పత్రిక):** హెచ్ సి ఎల్, ఒక యు ఎస్ 13.1 బిలియన్ గ్లోబల్ కాంగ్లోమిరేట్ ఈరోజు హెచ్ సి ఎల్ జిగ్సా యొక్క ఐదవ ఎడిషన్ రిజిస్ట్రేషన్స్ ని లాంచ్ చేసింది- భరత దేశంలో అతి పెద్ద ఇబ్బందులను పరిష్కరించే ఎసెస్మెంట్ ప్లాట్ఫామ్ ఇప్పుడు తెరిచి ఉంది. ఈ పాన్-ఇండియా చొరవ, కఠినమైన మూల్యాంకన ప్రక్రియ ద్వారా వారి విమర్శనాత్మక ఆలోచనా సామర్థ్యాలను గుర్తించి వారికి ప్రతిఫలమివ్వడం ద్వారా భారతదేశంలోని అగ్రశ్రేణి యువ సమస్య పరిష్కారాల సంఘాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సంవత్సరం హెచ్ సి ఎల్ జిగ్ సా 6 నుండి 9 తరగతుల వరకు అన్ని పాఠశాల విద్యార్థులను ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా పోటీలో పాల్గొనడానికి ఆహ్వానిస్తోంది. ఆసక్తిగల విద్యార్థులు మరియు పాఠశాలలు 31 జూలై 2024లోపు www.hcljigsaw.comలో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా తమ క్రీడలను సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఐదవ ఎడిషన్ కోసం మొత్తం బహుమతి పర్స్ రూ. 12 లక్షలు. దీనితో పాటు, 150 మంది కంటే ఎక్కువ మంది పాల్గొనే పాఠశాలలు భారతదేశం యొక్క అగ్ర సమస్య-పరిష్కార పాఠశాలలుగా గుర్తించబడతాయి. చొరవను ప్రతిబింబిస్తూ హెచ్ సి ఎల్ లో అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు బ్రాండ్ హెడ్ రజత్ చందోలియా మాట్లాడుతూ, "హెచ్ సి ఎల్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న మరియు ప్రపంచంలో నావిగేట్ చేయడానికి సరైన నైపుణ్యాలు మరియు జ్ఞానంతో యువకులను గుణించడం లక్ష్యంగా పెట్టుకున్నాము. హెచ్ సి ఎల్ జిగ్ సా ద్వారా పాఠశాల విద్యార్థులలో క్లిష్టమైన ఆలోచన మరియు సమస్య పరిష్కారం వంటి 21వ శతాబ్దపు ముఖ్యమైన నైపుణ్యాలను మూల్యాంకనం చేయడానికి మరియు మెరుగుపరచడానికి మేము ఒక వేదికను అందించడానికి కట్టుబడి ఉన్నాము. ఈ సంవత్సరం కాంప్లిమెంటరీ రిజిస్ట్రేషన్‌ని అందించడానికి అడ్డంకులను ఛేదించడానికి మరియు చేరికను పెంపొందించడానికి ఈ పరివర్తన కార్యక్రమంలో పాల్గొనేలా మరిన్ని పాఠశాలలు మరియు విద్యార్థులను ప్రోత్సహించడానికి మేము సంతోషిస్తున్నాము" అని అన్నారు.

## సాధారణ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ
# ఈనెల 18 నుంచి ప్రారంభం



**విజయవాడ,ఏప్రిల్ 1 (ఆంధ్ర పత్రిక) :** సాధారణ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా వెల్లడించారు. సాధారణ ఎన్నికల నిర్వహణ, సంసిద్ధతపై జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌తో కలిసి కలెక్టర్ స్థానిక స్పందన సమావేశ మందిరంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. సాధారణ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈనెల 18 నుంచి ప్రారంభమై 25వ తేదీతో ముగుస్తుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాల పరిశీలన 26వ తేదీ ఉంటుందన్నారు. నామినేషన్ పత్రాల ఉపసంహరణ ప్రక్రియ 29వ తేదీన ముగుస్తుందన్నారు. మే నెల 13వ తేదీన ఎన్నికలు జరుగుతాయని ప్రకటించారు. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలపై ఎన్నికల కమిషన్‌కు ప్రతిపాదనలు పంపామన్నారు. 1,510 పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, ర్యాంప్, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు 120 శాతం ఈవీఎం యంత్రాలు సిద్ధంగా ఉంచామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించామని వాటి వద్ద వెబ్ క్యాస్టింగ్, అబ్జర్వర్ల నిఘా ఉంచామన్నారు. సర్వీస్ ఓటర్లు, విధుల్లో ఉండే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వినియోగించుకునే అంశాలపై అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన వివరించారు. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను అందిస్తామన్నారు.

# ఖజానాలో నిధులు లేకనే కదా?



**విజయవాడ, ఏప్రిల్ 1 (ఆంధ్ర పత్రిక):** పింఛన్ల పంపిణీ అంశంపై ఇంటింటికీ వెళ్లి పింఛన్లు ఇవ్వాలని కోరుతూ తెలుగుదేశం నేతలతో పాటు సచివాలయానికి వెళ్లి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తారీఖు నుంచే ఇంటి వద్దే ఫించన్లు పంపిణీ చేయాలని జగన్ రెడ్డి ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదు? ఖజానాలో నిధులు లేకనే కదా? అని సూటిగా ప్రశ్నించారు 1.35 లక్షల సచివాలయ సిబ్బంది ద్వారా యుద్ధప్రాతిపదికన ఫించన్లు ఇంటి వద్దే పంపిణీ చేయడం సాధ్యమైనా జగన్ రెడ్డి ప్రయత్నాలు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు ఒకటో తారీఖున పెన్షన్లకు ఇవ్వాల్సిన డబ్బును మరియు జనవరి 23న బటన్ నొక్కిన ఆసరా డబ్బును, ఫిబ్రవరి 16న బటన్ నొక్కిన చేయూత డబ్బును, ఫిబ్రవరి 29న పామర్రులో బటన్ నొక్కిన విద్యా దీవెన డబ్బును, మార్చి 14న బటన్ నొక్కిన ఈబీసీ నేస్తం డబ్బును, ఆరోగ్య శ్రీకి ఇవ్వాల్సిన నిధులు రూ.13వేల కోట్లు మార్చి 16 నుంచి 30వ తారీఖు లోపల అంటే 15 రోజుల్లోనే జగన్రెడ్డి తన అనుకూల కాంట్రాక్టర్లకు మొత్తం దోచిపెట్టి దీంతో పింఛన్ల సొమ్ములు ఇవ్వడానికి నేడు ఖజానాలో సరిపడా నిధులు లేక తన దుర్మార్గాన్ని కప్పిపెట్టుకోవడా నికి జగన్ రెడ్డి ఎన్నికల టీడీపీపైన దుష్ప్రచారం చేయిస్తున్నాడు. 3వ తారీఖు నుంచి ఫించన్లు పంపిణీ చేస్తారని మార్చి 28న సాక్షి దినపత్రికలో జగన్ రెడ్డి ప్రభుత్వం చెప్పిన వార్తను ప్రచురించింది. ఎందుకు ఇలా సాక్షిలో రాశారు. ప్రభుత్వం దగ్గర నిధులు లేకనే కదా. ఈ వాస్తవాన్ని కప్పిపెట్టి ఎన్నికల లబ్ది కోసం వైకాపా దుష్ప్రచారం చేస్తోంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి సెర్ప్, సీఈవో మురళీధర్ రెడ్డి ఫించన్ల పంపిణీ సచివాలయం సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తోంది అని ఈ సందర్భంగా తెలియజేశారు.

# టీడీపీ నాయకులపై కేసు నమోదు




**మార్కాపురం,ఏప్రిల్ 1 (ఆంధ్ర పత్రిక):** మార్కాపురం మండలం వేములకోటలో గతనెల 23న టీడీపీ నాయకులు నిర్వహించిన సభలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఫ్లయింగ్ స్క్వాడ్ ఫిర్యాదు మేరకు కోర్టు ఆదేశాలతో 12 మంది టీడీపీ నేతలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వరనాయక్ తెలిపారు. అనుమతి లేకుండా వేములకోటలో టీడీపీ నేతలు సమావేశం ఏర్పాటు చేసి. భోజనాలు పెట్టారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లు గుర్తించిన ఫ్లయింగ్ స్క్వాడ్ ఫిర్యాదు మేరకు కోర్టు పరిశీలనకు పంపారు.



నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ ఎడమ కాలువకు త్రాగునీటి అవసరాల కోసం 2500 క్యూసెక్కుల నీటిని వదిలిన NSP అధికారులు.

## ప్యాకేజీలతో
# టిడిపి నాయకులను కార్యకర్తలను కొనలేవు



**బేతంచెర్ల,ఏప్రిల్ 01(ఆంధ్రపత్రిక):** బేతంచెర్ల మండలం వీరాయి పల్లె, ముద్దవరం, ముసలాయి చెరువు గ్రామాలలో మండల టిడిపి అధ్యక్షుడు ఉన్నం ఎల్లా నాగయ్య అధ్యక్షతన బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డోన్ నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ...ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఓటమి భయంతో మా టిడిపి నాయకులను కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తూ వినకపోతే ప్యాకేజీలు ఇచ్చి వైసిపి పార్టీలోకి ఆహ్వానించడం జరుగుతుం దని బుగ్గన మీరు ఎన్ని ప్యాకేజీలు ఇచ్చిన మా నాయకులను కార్యకర్తలను కొనడం నీకు సాధ్యం కాదని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఎక్కడ సభలు సమావేశాలు నిర్వహించిన అభివృద్ధిని చూసి ఓటేయండి అంటున్నారు ఎక్కడ మీరు చేసిన అభివృద్ధి వేసిన రోడ్లపై రోడ్లు వెయ్యడం మీ అభివృద్ధి? మీరు మంత్రి అయిన తర్వాత డోన్ నియోజకవర్గం లో ఎంతమంది నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించారు అని సూటిగా ప్రశ్నించారు. రైతాంగం బాగుపడాలన్న పెరిగిన నిత్యవసర ధరలు తగ్గాలన్న రాష్ట్రంలో రాక్షస పాలనను కొనసాగిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని, డోన్ లో రేకుల మంత్రిని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి నాయకులు రాధాకృష్ణ, ఎల్లారెడ్డి, సూర్య చంద్రారెడ్డి, పుల్లయ్య, నారాయణరెడ్డి, ఆనంద్, పు ల్లాస్ మద్దిలేటి, వీరభద్రుడు, తిమ్మారెడ్డి, స్వాములు, రవి జనసేన నాయకులు చల్ల మద్దిలేటి స్వామి, నాగరాజు ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు ఉపాధ్యక్షుడు పోలూరు వెంకటేశ్వర రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు బుగ్గన ప్రభాకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు పోలూరు రాఘవరెడ్డి, రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జాకిర్ల బేగ్, టిడిపి సీనియర్ నాయకులు భీమేష్ రెడ్డి, మండల సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం చంద్రశేఖర్, పట్టణ సమన్వయ కమిటీ చైర్మన్ సుధాకర్, నియోజకవర్గ గౌరవ సలహాదారుడు తిరుమలేష్ చౌదరి, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, కౌన్సిలర్ రామాంజనే యులు, అంబాపురం సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, బుక్కాపురం సర్పంచ్ నాగరాజు కె.పి భూపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిధులు 13 వేల కోట్లను
# కాంట్రాక్టర్లకు దోచిపెట్టిన జగన్



**మంత్రాలయం, ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక):** మంత్రాలయం నియోజవర్గంలోని మాధవరం తెదేపా పార్టీ కార్యాలయంలో సోమవారం మంత్రాలయం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి కోసిగి మాజీ సర్పంచ్ ముత్తురెడ్డి, మాజీ డీసీసీ నీటి సంఘం అధ్యక్షుడు పల్లెపాడు రామిరెడ్డి ,పెద్దకడుబురు మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న ,కోసిగి మాజీ జడ్పీటీసీ తోవి రామకృష్ణ ,సుబ్బరాజు, విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి స్వార్థ రాజకీయాల ప్రయోజనాల కోసం పెన్షన్ పొందే అవ్వ తాతలు, వితంతువులు, వికలాంగులు, చాలా ఇబ్బంది పడుతున్నారని బల్లగుద్ది ఒకటో తారీకున పెన్షన్ ఇస్తాను అని చెప్పిన జగన్మోహన్ రెడ్డి, ఈ పేదవారి పెన్షన్ సొమ్ము ప్రభుత్వ నిధులు 13 వేల కోట్లను మార్చి 16 నుండి 30 తారీకు మధ్యలో 15 రోజుల్లోనే ఎన్నికల కోడ్ కువిరుద్ధంగా తన కాంట్రాక్టర్లకు దోచిపెట్టి రాష్ట్ర ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని విమర్శించారు.ఆరు లక్షల 35 వేల మంది ఉన్న సచివాలయం సిబ్బంది కార్యదర్శులు ఇతర ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పెన్షన్ ఇవ్వవలసిందిగా తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది..జనవరి 23న బటన్ నొక్కి ఆసరా డబ్బు ఫిబ్రవరి 16న బటన్ నొక్కి చేయుత డబ్బులు ఫిబ్రవరి 29న బటన్ నొక్కి విద్యా దీవెన డబ్బు, మార్చి 14న బటన్ నొక్కి బీసీ నేస్తం, ఆరోగ్యశ్రీ కి ఇవ్వాల్సిన నిధులు మొత్తానికి తనకి అత్యంత సన్నిహితమైన కాంట్రాక్టర్లకు దోచిపెట్టిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందని మండి పడ్డారు.ఒకటే గుర్తుపెట్టుకో వచ్చేది మా ప్రభుత్వమే.మా ప్రభుత్వం వచ్చాక ప్రతినెల ఒకటో తేదీన 4000 రూపాయల పెన్షన్ అరులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తాం. ఫ్యాన్ గాలి ఆగిపోయింది సైకిల్ సమయం వచ్చేసిందినీ ఓటమి మంత్రాలయం నుండే మొదలవుతుంది మీ ప్రభుత్వం చేసిన పాపాలను ఎండగట్టి ప్రజలకు సేవ చేయడానికి తెలుగుదేశం పార్టీతో నారా చంద్రబాబునాయుడు గారితో పాటు మంత్రాలయం నియోజవర్గమైన మేము కూడా రాష్ట్ర ప్రజలకు జరిగే అభివృద్ధిలో భాగం అవుతామని తెలియజేస్తున్నానని జగన్ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అర్లబండసర్పంచ్ మల్లికార్జున,అయ్యప్ప, చిన్ననరసప్ప ,చిన్న ఈరయ్య, భాను ప్రకాష్, బీజేపీ ఉసెని,కృష్టప్ప ,నాగరాజు, మారయ్య సంజీవయ్య, వీరేష్ వెంకట్ రెడ్డి, నగేష్ మరియు తెదేపా బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురం సమగ్ర అభివృద్ధికై
# పరిపూర్ణానంద స్వామి సప్తపది



**హిందూపురం, ఏప్రిల్ 1 (ఆంధ్ర పత్రిక) :** హిందూపురం ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో గణేశ మండపాల్లో పూజించిన గణపతి ప్రతిమలను నిమజ్జనం చేసే పవిత్ర స్థలం గుడ్డం చెరువు పాలకుల అలసత్వం వలన ఆ చెరువు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడి, పవిత్రంగా పూజలందుకున్న గణపతి ప్రతిమలు పూర్తిగా నిమజ్జనం కాకుండా అశ్రద్ధ చేయబడుతున్నాయని సోమవారం పరిపూర్ణానంద స్వామి గుడ్డం చెరువును సందర్శించారు. అనంతరం అయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఇది శాస్త్రీయం కాదని దైవానికి జరుగుతున్న అపరాధమని సూచించారు. తగిన రీతిలో చెరువును శుభ్రపరిచి ఆధ్యాత్మిక శోభతో గణేశ సరోవరంగా తీర్చిదిద్దాలని తద్వారా దైవానుగ్రహం సంపూర్ణంగా లభించి ఈ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. హిందూపురం వాసులు తనకు అవకాశం ఇస్తే ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి సప్తపది అని ఏడు అంశాలు లక్ష్యంగా పెట్టుకున్నానన్నారు. అందులో తొలి అడుగుగా గణేశ సరోవర నిర్మాణాన్ని చేపడతానని వెల్లడించారు. తనను ప్రజాప్రతినిధిగా ఈ ప్రాంత వాసులు ఎన్నుకుంటే గణేష నవరాత్రుల్లో మండపాల నిర్వహణకు ప్రభుత్వ అనుమతుల బెడద పూర్తిగా సడలించే చర్యలు చేపడతానని, అలాగే రంగనాథస్వామి ఆలయానికి దాతలు విరాళంగా ఇచ్చిన 42 ఎకరాల భూమికి సమాంతరమైన ఆస్తి తిరిగి దేవాలయానికి లభించే చర్యలు చేపడతానని అయన తెలిపారు.

# అల్లూరులో అలజడి



**నందికొట్కూర్, ఏప్రిల్ 1 ఆంధ్ర పత్రిక:** నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ మాండ్ర శివానంద రెడ్డిని సోమవారం అరెస్ట్ చేసేందుకు తెలంగాణ కు చెందిన సీసీ ఎస్ పోలీస్ లు రావడం తో మాండ్ర స్వగ్రామమైన అల్లూరు లో అలజడి మొదలయింది. ఎలాంటి ఆధారాలు లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారని పేర్కొంటూ మాండ్ర అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే ఈ విషయం పై పలు ఛానళ్ళలో తప్పుడు ప్రచారం జరగడం పట్ల మాండ్ర శివానంద రెడ్డి స్పష్టత ఇచ్చారు. ఈ విషయం పై ఆయన మాట్లాడుతూ న్యాయపరంగా సంబంధిత పత్రాలతో వస్తే సహకరించడానికి తాను ఎప్పుడు సిద్దమే అన్నారు. ఉ దయం నుండి వివిధ సోకాల్డ్ చానల్లలో వస్తున్న అవాస్తవాలను నమ్మాల్సిన అవసరం లేదు. %జజూ% పోలీసులు రావడం వాస్తవం. కానీ వారు ఎగువాటి వారెంట్ కానీ, నోటీస్ కానీ ఇవ్వకుండా మీరు హైదరాబాదుకు రండి అక్కడ దీనికి సంబంధించిన నోటీస్‌లు ఇస్తామని చెప్పడం జరిగినది. ప్రస్తుత పరిస్థితులలో ఒక సామాన్య వ్యక్తినిసైతం నోటీస్ లేకుండా స్టేషన్లకు పిలిచే అధికారం లేదు. సంబంధం లేని అక్యూస్డ్ గా పెరు కుడాలేని కేసులో అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించడం విడ్డురం. సంబంధిత పత్రాలు ఏమి లేకుండా కొంతమంది నాయకుల మాటలు నమ్మి ఇలాచేయడం సమంజశం కాదని వివరించడం జరిగినది. సమందిత పత్రాలతో వస్తే అన్నివిధాల సహకరించడానికి తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని తెలిపారు. న్యాయవాదులు సైతం అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే పరిస్థితులలో అక్కడకు వచ్చిన అధికారులు లేకపోవడం గమనార్హం.

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో

# వైస్సార్సీపీలోకి చేరిక..



**హిందూపురం, ఏప్రిల్ 1 (ఆంధ్ర పత్రిక) :** జిల్లాలో జరుగుతున్న మేమంతా సిద్ధం బస్సుయాత్రలో భాగంగా సంజీవపురం స్టే పాయింట్ వద్ద ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో లేపాక్షి టీడీపీ మాజీ ఎంపీపీ హనోక్, టీడీపీ నేత, చంద్ర దండు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ అన్వార్ అహ్మద్ లు టీడీపీ నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమం, అభివృద్దిని చూసి పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. వై.యస్ జగన్మోహన్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి, నవీన్ నిశ్చల్, ఎంపీ అభ్యర్ధి బోయ శాంతమ్మ, పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్ధి ఉషా శ్రీ చరణ్ తదితరులు ఉన్నారు.

### నియోజకవర్గంలో

# పలువురు వాలంటీర్లు రాజీనామాలు



**పత్తికొండ,ఏప్రిల్ 1(ఆంధ్ర పత్రిక) :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండలానికి చెందిన 76 మంది వాలంటీర్లు రాజీనామాలు చేశారు. అలాగే పత్తికొండ మండలంలోని దేవనబండ చిన్న హుల్తి గ్రామాలకు చెందిన 12 మంది వాలంటీర్లు సోమవారం రాజీనామాలు చేశారని ఎంపీడీవో రామారావు తెలిపారు. రాజీనామాలు చేసిన వాలంటీర్లు సురేష్ ,రంగ స్వాములు మాట్లాడుతూ కొన్ని రాజకీయ పార్టీలు వాలంటీర్లు పెన్షన్లు పంపిణీ చేయరాదని ఎన్నికల కమిషన్‌కి ఫిర్యాదు చేయడంతో ఎన్నికల కమిషన్ తమను పెన్షన్లు పంపిణీ చేయరాదని ఆదేశించడం జరిగిందన్నారు .దీనికి నిరసనగా ఎలాంటి రాజకీయ, కుల, మత వివక్షత లేకుండా తాము నిష్పక్షపాతంగా వృద్ధులకు వితంతువులకు, పెన్షన్ల పంపిణీ చేస్తుండగా తమ పైన ఇలాంటి నిందలు వేయటం రాజకీయ పార్టీలకు తగదని వాలంటీర్లు అన్నారు. దీనికి నిరసనగా వాలంటీర్లురాజీనామాలు ఇవ్వటం జరిగిందని చెప్పారు.

### సచివాలయ సిబ్బంది ద్వారా

# పెన్షన్‌లను పంపిణీ చేయాలి



**గూడూరు, ఏప్రిల్ 1, ఆంధ్ర పత్రిక:** రాష్ట్రంలో ఏర్పాటు చేసి ఉన్న గ్రామ సచివాలయాల వ్యవస్థలో సగటున ప్రతి సచివాలయంలో 8 నుండి 15 మంది సిబ్బంది పని చేస్తున్నారు కాబట్టి వారి చేతి గుండా పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుందని గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్.డి. ఏ కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సునీల్ కుమార్ అన్నారు. తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకారం ఏప్రిల్ ఒకటో తేదీ నుండి పెన్షన్ దారులకు వాలంటీర్ల ద్వారా కాకుండా ప్రత్యామ్నాయ పద్ధతిలో పెన్షన్లు అందజేయాలని ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. వైసిపి నాయకులు సాక్షాత్తు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా పెన్షన్ దారులకు పింఛన్ పంపిణీ తెలుగుదేశం పార్టీ కారణంగా నిలిచిపోయిందని అసత్య ప్రచారాలు చేస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. గూడూరు నియోజకవర్గ పరిధిలోని 40 వేల మందికి పైబడి పెన్షన్ మొత్తం సుమారు 10 కోట్ల 62 లక్షల రూపాయలు ఏప్రిల్ ఒకటో తేదీన చెల్లించాల్సి ఉండగా అందుకు సంబంధించి గూడూరు ట్రెజరీ ఖాతాలో డబ్బులు జమ అయ్యాయా అయితే రుజువు చేయమని సవాల్ విసిరారు . పెన్షన్ దారులకు ప్రభుత్వం డబ్బులు చెల్లించలేని పరిస్థితి ఉండడంతో వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీపై అసత్య ప్రచారాలు చేస్తూ పెన్షన్ దారులను మభ్యపెడుతున్నారని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు శీలం కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, చెంచురామయ్య రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మద్యం తరలిస్తున్న కారు సీజ్



**గూడూరు,ఏప్రిల్ 1, ఆంధ్ర పత్రిక:** గూడూరు రూరల్ పరిధిలోని చెన్నూరు గ్రామం నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్న కారును రూరల్ పోలీసులు గుర్తించి అందులో ఉన్న 30 మద్యం సీసాలనుస్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు వాహనాల తనిఖీల్లో భాగంగా గూడూరు మండల పరిధిలోని తిప్పవరపాడు సెంటర్,పెట్రోల్ బంకు,చెన్నూరు బస్టాండ్ ప్రాంతాల్లో అనుమానంగా వున్న తెలంగాణా రిజిస్ట్రేషన్‌తో( టి ఎస్ 08 హెచ్ జే 0872) నంబర్ గల కారు ను గుర్తించి తనిఖీ చేయగా అందులో హైదరాబాదుకు చెందిన చెరుకూరు దననుంజయ అనే వ్యక్తి చెన్నూరు మద్యం షాపు నుంచి 30 బాటిళ్లు కొనుగోలు చేసుకుని వెళుతున్నట్లు గుర్తించారు. కారును,మద్యం సీసాలను స్వాధీనం చేసుకు ని,వ్యక్తి పైకేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

# టీడీపి హయంలోనే గ్రామాల అభివృద్ది



**గూడూరు,ఏప్రిల్ 1, ఆంధ్ర పత్రిక:** గూడూరు మండల పరిధిలోని విందూరు, రామలింగాపురం, సంతదాసుపల్లి పంచాయతిల నందు మండల నాయకులు, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ అసమర్ధ పాలన గురించి తెలుపుతూ, అధికారంలోకి వస్తే ఉమ్మడి కూటమి అందించబోయే సూపర్ -6 పథకాలు గురించి తెలుపుతూ ప్రచార యాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్. డి ఏ కూటమి, టీడీపి అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ. పేదలకు అందించాల్సిన పెన్షన్ ను కూడా ప్రభుత్వం వారికి అందించలేని స్థితిలో ఉందన్నారు.అదేమంటే దానికి టీడీపి ప్రభుత్వం పైన బురద చల్లుతున్నారు.గత టీడీపి ప్రభుత్వం హయంలో ఈ పంచాయతిలలో కోట్ల రుపాయులతో అభివృద్ధి పనులు చేసాము అన్నారు. ఈ ప్రభుత్వం అవచ్చిన తరువాత ఇక్కడ ఒక్క అభివృద్ధి పని అయిన చేసిందో లేదో మీకు తెలియాలి అని పేర్కొన్నారు.విందూరు పంచాయతి నందు 4 కోట్ల రుపాయలతో అభివృద్ధి చేశాము అన్నారు. రామలింగాపురం పంచాయతి నందు 2 కోట్ల రుపాయులపైగా అభివృద్ధి చేశామనీ తెలిపారు. గిరిసాస్త్రివారి కండ్రిగ లో 31 లక్షల రుపాయులతో వాటర్ ట్యాంక్ నిర్మించామన్నారు.సంతదాసుపల్లి పంచాయతిలో 3 కోట్ల రుపాయిలకు పైగా అభివృద్ధి పనులు చేశాము అని అన్నారు. ప్రచార కార్యక్రమంలో రామలింగాపురం పంచాయతి వైసీపీ నుండి కంచి శేఖర్ రెడ్డి,ఆరికల వెంకటేశ్వర్లు రెడ్డితల్లా పెంచల్ రెడ్డి, గిరిసాస్త్రి వారి కండ్రిగ నుండి ,వెంకటేశ్వర రెడ్డి తదితరులను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అరుందతియ వాడ వైసీపీ నుండి అడసనపల్లి బాలక్రిష్నయ్య అధ్వర్యంలో కుటుంబాల వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర రెడ్డి, కొందూరు వెంకటేశ్వర్లు రాజు,ఎగిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి,బొమ్మిరెడ్డి పెంచల రెడ్డి,దొడ్డగ నారాయణ రెడ్డి, పట్టాభి రెడ్డి,రామలింగారెడ్డి,కృష్ణ రెడ్డి,దుద్దా రాఘవ రెడ్డి,రాధాకృష్ణ రెడ్డి,అల్లూరు కరుణాకర్ రెడ్డి,మట్టం శ్రావని రెడ్డి,పల్లంపర్తి మధు రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి,ఇనుకుర్తి మల్లికార్జున్ నాయుడు,ముమ్మడి అమరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ కమిషన్ నిర్ణయాన్ని టిడిపిపై రుద్దకండి



**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక):** కాంట్రాక్టర్లలకు డబ్బులు ఇచ్చి ఖజానా ఖాళీ చేసి ఖజానాలో డబ్బులు లేని పరిస్థితి వల్ల వైసిపి ప్రభుత్వం కాకమ్మ కథలు అల్లుకొని ధద్వ వైఖరి దొంగ మాటలు వాలెంట్రీ వ్యవస్థ దూరం వుంచడం వల్ల పింఛన్లు దారులకు అవ్వతాతలకు ఆలస్యం అవుతుందని పించన్ పంపిణీ విషయంపై ఎలక్షన్ కమిషన్ నిర్ణయాన్ని టిడిపిపై రుద్దడం విష ప్రచారాన్ని కేంద్ర స్థాయిలో తీసుకెళ్లుతామని ఎమ్మెల్యే అభ్యర్థి బివి జయ నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక నివాసం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బివి మాట్లాడుతూ నిన్న నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన పట్టణం మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పొత్తుపై జత కట్టిన జనసేన. బిజెపి పార్టీల నాయకులందరికి అభినందనలు తెలియజేశారు. ఎలక్షన్ కమిషనర్ వాలెంట్రీలను విధులకు దూరం పెట్టండి ఆదేశాలు జగన్మోహన్ రెడ్డి ఎన్నికల కోడ్ ముందే కాంట్రాక్టులకు. తాఫేదారులకు. గుత్తేదారులకు డబ్బులు మొత్తం సమర్పించుకొని ఖజానా ఖాళీ చేసి పింఛన్లు దారుల అవ్వతాతలకు పింఛన్లు పంపిణీ చేయలేని దుస్థితి వైసిపి ప్రభుత్వం అన్నారు. చెత్త పన్ను వేసి చెత్త పన్ను కట్టక పోతే అవ్వతాతల అన్ని రకాల వికలాంగుల పింఛన్లు డబ్బులు వసూలు చేస్తున్నారు. మీరు ఎంతో ప్రేమ వలగబోసినట్లుగా పింఛన్లు దారులకు వాలెంట్రీలను దూరం పెట్టినందుకు సరియైన సమయానికి ఇవ్వలేక పోతున్నామనీ వైసిపి ప్రభుత్వం కాకమ్మ కథలు అల్లుకొన్నారని ఎద్దేవా చేశారు. చెత్త పన్ను ను పింఛన్లు దారుల నుంచి కొట్టేయడం నిజం కాదా ప్రతి ఇంటి అవ్వతాతల రూ 60. రూ 80లు ఇష్టారాజ్యంగా వసూలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. నిధులు లేని కారణంగా 3వ తేదీ పంపిణీ అంటున్నారు అది కూడా పంపిణీ చేస్తారో లేదో చూడాల్సిందే అన్నారు. సచివాలయం సిబ్బందితో ప్రభుత్వం కార్యక్రమాన్ని డబ్బులు పంపిణీ శ్రీకారం చుట్టాల్సింది కేవలం వాలంటీలపై ఆధార పడడం వారి గొంతు కోస్తున్నారని తెలుస్తోంది. వాలెంట్రీలు వ్యవస్థ కూడ వైసిపి నెత్తిన పెట్టుకొనే వారు తప్పా మిగతావారందరిని కొనసాగిస్తానని చెప్పిన గొప్ప మనస్సున్న నాయకుడు చంద్రబాబు నాయుడు. అన్నా క్యాంటిన్ పడితే పక్క రాష్ట్రాల్లో తమిళ నాడులో అమ్మా క్యాంటీన్ పెడితే ప్రభుత్వం మారినా అమ్మా క్యాంటీన్ ను తీయలేదు. గత టిడిపి ప్రభుత్వం హయాంలో అన్నా క్యాంటిన్ పడితే కక్ష కట్టి పేదవాడి ఆకలిని నొక్కేశారు. అధికారం చేపట్టిన వెంటనే అవ్వతాతలకు. వికలాంగులకు రూ 4000 ఇంటికే పించన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టుతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### 14 నుండి 23వ తేదీ వరకు...

### నారాయణవనం శ్రీ అగస్తీశ్వరస్వామివారి

# వార్షిక బ్రహ్మోత్సవాలు

**తిరుమల,ఏప్రిల్ 1, ఆంధ్రపత్రిక:** నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ మరగదవల్లీ సమేత అగస్తీశ్వరస్వామివారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 14 నుండి 23వ తేదీ వరకు ఘనంగా జరుగనున్నాయి. ఈ నెల 13వ తేదీ సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు గణపతి ఉత్సవం, అంకురార్పణం నిర్వహిస్తారు. 14వ తేదీ ఉదయం 6.30 నుండి 7.30 గంటల మధ్య మేష లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించనున్నారు. అదేరోజు రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనంపై అగస్తీశ్వరస్వామి భక్తులకు దర్శనమివ్వనున్నారు. ప్రతిరోజూ ఉదయం 10 నుండి 11 గంటల మధ్య స్వామివారి ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం నిర్వహించనున్నారు. ప్రతి రోజు రాత్రి 7 గంటలకు స్వామివారి వాహనసేవ ఉంటుంది. 15వ తేదీ సింహ వాహనం, 16న హంస వాహనం, 17న శేషవాహనం, 18న నంది వాహనం, 19న గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. 20న రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. ఈ నెల 21న రాత్రి 7 గంటలకు కల్యాణోత్సవం, అనంతరం అశ్వవాహన సేవ జరుగనున్నాయి. రూ.500 చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొనే గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ, ఒక అప్పం, అన్నప్రసాదాలను బహుమానంగా అందజేస్తారు. ఈ నెల 22న ఉదయం 9 గంటలకు శ్రీ నటరాజ స్వామివారి వీధి ఉత్సవం జరుగనుంది. రాత్రి 7 గంటలకు రావణేశ్వర వాహనంపై అగస్తీశ్వరస్వామి దర్శనమిస్తారు. 23న కైలాసకోనలో త్రిశూలస్నానం ఘనంగా నిర్వహించనున్నారు. అదేరోజు రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ కోలాటం, ఆధ్యాత్మిక, భక్తిసంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆలయ చరిత్రను పరిశీలిస్తే నారాయణవనం ప్రాంతాన్ని పరిపాలించిన శ్రీ పద్మావతీదేవి తండ్రి అయిన శ్రీ ఆకాశ మహారాజు ఈ ఆలయాన్ని నిర్మించినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ శ్రీ అగస్తీశ్వరస్వామివారు స్వయంభువుగా వెలిశారు. స్వామివారి లింగాకారానికి పీఠభాగం అనగా బాణపట్టమును అమర్చి వేద ఆగమశాస్త్ర ప్రకారం శ్రీ అగస్త్య మహర్షులవారు ప్రతిష్ఠ చేసి పూజించినందువల్ల స్వామివారికి అగస్తీశ్వరస్వామి అని పేరు వచ్చింది.

### మాదిగల సింహ గర్జన కరపత్రాలు విడుదల చేసిన

# జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు



**మంత్రాలయం, ఏప్రిల్ 1 (ఆంధ్ర పత్రిక):** మంత్రాలయం జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న మాదిగ ఆధ్వర్యంలోన కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం సూగురు గ్రామంలోన మాదిగల సింహ గర్జన సంబంధించినటువంటి ఖరపత్రాలను విడుదల చేసి,ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ, చలో కర్నూలు....అని పిలుపునిచ్చి మాదిగల సింహగర్జన ఏప్రిల్ 12వ తేదీన కర్నూల్ టౌన్ బిఏఎస్ కళ్యాణమండపం నందు జరుగుచున్నది.దానికి వేలాదిమందిగా మాదిగలు తరలివచ్చి జయప్రదం చేయాలని మాట్లాడి 30 సంవత్సరాల నుంచి ఎస్సీ వర్గీకరణ చేయాలని పోరాటం చేస్తుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా నమ్మకద్రోహంచేస్తూనే ఉన్నారు.అధికార పార్టీ,ప్రతిపక్ష పార్టీ వాళ్లు కూడా ఎస్సీ వర్గీకరణ పైన స్పష్టమైన వైఖరి తెలపలేకపోతే ఈ రాష్ట్రంలో మాదిగల సత్తా అంటే ఏమో ఓటుతో బుద్ధి చెబుతామని మాట్లాడి,రాబోయే రోజుల్లోనే జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం ఎంఆర్పిఎస్ నాయకులు అంటే కేవలం పోరాట యోధులే కాదు అసెంబ్లీలోన,పార్లమెంట్ లోన గళం విప్పే విధంగా దోహదం చేస్తుందని మాట్లాడి, ఏప్రిల్ 12వ తేదీన జరిగే మాదిగల సింహ గర్జనలో మాదిగల అంటే పాలేరు కాదు,మాదిగల అంటే క్షత్రియ వంశానికి చెందిన రాజులని నిరూపిస్తామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గం ఉపాధ్యక్షులు గర్జి హనుమంతప్ప,జై భీమ్ ఎంఆర్పిఎస్ మంత్రాలయం మండల నాయకులు గర్జ ప్రకాష్, గర్జీ వీరేష్, సూగురు గ్రామ పెద్దలు గర్జీ దేవదాసు, గర్జి సురేషు, గర్జీ గాబ్రియేలు, ప్రకాశం,ఇస్సాకు, దేవ సాయము తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైలు కింద పడి ఉపాధ్యాయుడు మృతి



**గూడూరు, ఆంధ్ర పత్రిక:** గూడూరు పట్టణంలోని గూడూరు రైల్వే జంక్షన్ లో ప్రమాదవశాత్తు కాలు జారి రైలు కిందపడి ఒక ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల సమాచారం మేరకు నెల్లూరులో నివాసం ఉంటున్న కృష్ణ ప్రసాద్ అనే సుమారు 40 సంవత్సరాలు వయసు కలిగిన ఉపాధ్యాయుడు గూడూరు మండల పరిధిలోని వెందోడు గ్రామంలో పాఠశాలలో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం నెల్లూరు నుండి గూడూరుకు రైలు లో ప్రయాణిస్తూ ఉపాధ్యాయుడు కృష్ణ ప్రసాద్ ప్రమాదవశాత్తు కాలుజారి రైలు కిందపడి మరణించారు. ఈయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు రైల్వే పోలీసు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మ



**పత్తికొండ, ఏప్రిల్ 1( ఆంధ్ర పత్రిక):** అప్పుల బాధ భరించలేక పత్తికొండ మండల పరిధిలోని చందోలి గ్రామా నికి చెందిన విజయకుమార్ (32 )సంవత్సరాలు అనే రైతు ఇంట్లో ఎవరూ లేని సమ యంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని పత్తికొండ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం రాత్రి ఈ సంఘటన జరిగిందని వివరించారు.. గ్రామంలో నాలుగున్నర ఎకరాలు భూమిలో వ్యవసాయం చేసుకుంటూ విజయకుమార్, భార్యాతో జీవిస్తున్నాడని తెలిపారు, గత ఏడాది పంటలకు గిట్టుబాటు ధర లేక చేసిన అప్పులు తీరలేదని, ఈ ఏడాది కందులు ,సజ్జలు పంటలు వేయడం జరిగిందన్నారు. వర్షాలు లేక వంటలు చేతికి రాక అప్పులు మిగలడంతో కుటుంబ పోషణ భారం అయిందని దీంతో అప్పల బాధ అప్పులను ఏ విధంగా తీర్చాలో తెలియక మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

### రంగనాయకుల మండపంలో

# రుగ్వేద పారాయణం ప్రారంభం

**తిరుమల,ఏప్రిల్ 1, ఆంధ్రపత్రిక :** తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో సోమవారం రుగ్వేద పారాయణం ప్రారంభమైంది. ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 12 మంది నిష్ణాతులైన వేద పండితులు పాల్గొని పారాయణం చేశారు. లోక కల్యాణార్థం శ్రీవారిని ప్రార్థిస్తూ 2020, ఏప్రిల్ 11వ తేదీ నుండి టీటీడీ చతుర్వేద పారాయణం ప్రారంభించింది. మొత్తం నాలుగు వేదాల్లోని ఐదు శాఖలు మూలం పారాయణం చేశారు. ఇప్పటి వరకు మూడు సార్లు చతుర్వేద పారాయణం పూర్తి చేసి, మరల 4వ సారి ఏప్రిల్ 1వ తేదీ నుండి రుగ్వేద పారాయణం ప్రారంభించారు. ప్రతి రోజు ఉదయం 9 నుండి 10 గంటల వరకు శ్రీవారి ఆలయంలోని రంగనా యకుల మండపంలో ఈ పారాయణ కార్యక్రమం నిర్వహిస్తారు. చతుర్వేద పారాయణం వలన అనంత మైన ఫలితం సిద్ధిస్తుందని ఎస్వీ ఉన్నత వేద అధ్యయన సంస్థ ప్రాజెక్టు అధికారి డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ వేద పండితులు పాల్గొన్నారు.

### ఈ నెల 14 నుండి 23వ తేదీ వరకు నారాయణవనం

# శ్రీ అగస్తీశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**తిరుమల,ఏప్రిల్ 1, ఆంధ్రపత్రిక :** నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ మరగదవల్లీ సమేత అగస్తీశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 14 నుండి 23వ తేదీ వరకు ఘనంగా జరుగనున్నాయి. ఈ నెల 13వ తేదీ సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు గణపతి ఉత్సవం, అంకురార్పణ నిర్వహిస్తారు. ఈ నెల 14వ తేదీ ఉదయం 6.30 నుండి 7.30 గంటల మధ్య మేష లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించనున్నారు. అదేరోజు రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనంపై అగస్తీశ్వరస్వామి భక్తులకు దర్శనమివ్వనున్నారు. ప్రతిరోజు ఉదయం 10 నుండి 11 గంటల మధ్య స్వామివారి ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం నిర్వహించనున్నారు. ప్రతి రోజు రాత్రి 7 గంటలకు స్వామివారి వాహనసేవ ఉంటుంది. ఈ నెల 15వ తేదీ సింహ వాహనం, 16న హంస వాహనం, 17న శేషవాహనం, 18న నంది వాహనం, 19న గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఏప్రిల్ 20న రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. 21న రాత్రి 7 గంటలకు కల్యాణోత్సవం, అనంతరం అశ్వవాహన సేవ జరుగనున్నాయి. రూ.500 చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొనే గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ, ఒక అప్పం, అన్నప్రసాదాలను బహుమానంగా అందజేస్తారు. ఈ నెల 22న ఉదయం 9 గంటలకు శ్రీ నటరాజస్వామివారి వీధి ఉత్సవం జరుగనుంది. రాత్రి 7 గంటలకు రావణేశ్వర వాహనంపై అగస్తీశ్వర స్వామి దర్శనమిస్తారు. ఈ నెల 23న కైలాసకోనలో త్రిశూలస్నానం ఘనంగా నిర్వహించనున్నారు. అదేరోజు రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు కోలాటం, ఆధ్యాత్మిక, భక్తిసంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

### నామకరణం కార్యక్రమంలో పాల్గొన్న

# వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్ధి దీపిక



**హిందూపురం, ఏప్రిల్ 1 (ఆంధ్ర పత్రిక) :** పట్టణంలోని కెవిఆర్ ఫంక్షన్ హాలులో వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు జిసి శ్రీధర్, సురేష్ ల మనవడు రుద్రాన్స్ నామకరణం కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూపురం నియోజకవర్గ వైస్సార్సీపీ అభ్యర్థి దీపిక పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామ్మూర్తి, అంబేద్కర్ నగర్ నవీన్, తదితర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుండీ లెక్కింపు



**గూడూరు, ఏప్రిల్ 1,ఆంధ్ర పత్రిక:** చిల్లకూరు మండల పరిధిలోని తూర్పు కనుపూరు గ్రామంలో వెలసి ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో సోమవారం హుండీ లెక్కింపు చేపట్టారు. మూడు నెలలకు గాను హుండీ లెక్కించగా 14,78,120/- వచ్చిందనీ ఆలయఇన్స్పెక్టర్. శ్రీనివాస బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సిద్ధారెడ్డి ఇంద్రసేనారెడ్డి, ఈఓ నవీన్ కుమార్, కమిటీ సభ్యులు చేవూరు శ్రీనివాసులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యువతి ఆత్మహత్య



**గూడూరు, ఏప్రిల్ 1, ఆంధ్ర పత్రిక:** చిల్లకూరు మండలం మోమిడి గ్రామానికి చెందిన మానిగల చెంచులక్ష్మి 20 సంవత్సరాలు కలిగిన యువతి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె మృతదేహాన్ని గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉంచి చిల్లకూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.మృతురాలి కుటుంబ సభ్యుల సమాచారం మేరకు చిల్లకూరు మండలం మోమిడి గ్రామానికి చెందిన కృష్ణయ్య కుమార్తె వ్యక్తిగత కారణాలతో వారి నివాసంలో సోమవారం గుళికల మందు తీసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడగా ఆమె కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆమెను గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకువస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎపి కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ఖరారు..!

**అమరావతి, ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ పడే అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసినట్లు సమాచారం. 117 అసెంబ్లీ స్థానాలకు, 17 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేశారు. ఈ జాబితాను మంగళవారం అధికారికంగా ప్రకటించనున్నట్లు ఏపీ కాంగ్రెస్ పీసీసీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఇక సీనియర్ నేత, మాజీ పీసీసీ రఘువీరా రెడ్డి ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నట్టు సమాచారం. అటు అసెంబ్లీ, ఇటు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనని, కేవలం ప్రచారంలో మాత్రమే పాల్గొంటానని రఘువీరారెడ్డి అధిష్టానానికి చెప్పినట్లు సమాచారం. ఇక కడప ఎంపీ అభ్యర్థిగా వైఎస్ షర్మిల పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. కాకినాడ నుంచి పల్లం రాజు, బాపట్ల నుంచి జేడీ శీలం, రాజమండ్రి నుంచి గిడుగు రుద్రరాజు పోటీ చేయనున్నట్లు సమాచారం.

# దంచికొడుతున్న ఎండలు

(మొదటి పేజీ తరువాయి)

జనం బెంబేలెత్తుతున్నారు. ఉదయం 12 గంటలు దాటితే ఎండలు నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. మరో మూడు రోజులు రికార్డు స్థాయిలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. రాగల మూడు రోజులు సాదారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరించారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతులు నమోదు అయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలో ఎండలు తీవ్రమవుతున్నాయి. ఉదయం నుంచే వేడిగాలులు వీస్తున్నాయి. దక్షిణ తెలంగాణలో సాధారణం కంటే ఎక్కువగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నదని హెచ్చరించింది. రాష్ట్రంలో ఎండలు తీవ్రమై గాలిలో తేమతగ్గిందని వాతావరణ కేంద్రం తెలిపింది. గాలిలో తేమ శాతం తగ్గడంతో పొడిగాలులు వీస్తున్నాయని వివరించింది. ఈ నెలలో ఎండలు అధికంగానే ఉంటాయని, తెలిపింది.

# జగన్ అక్రమాస్తుల కేసుల్లో విచారణ..

(మొదటి పేజీ తరువాయి)

దీపాంకర్ దత్తా ధర్మాసనం ఆదేశించింది. డిశ్చార్జ్ పిటిషన్ల కారణంగా జాప్యమవుతోందని సీబీఐ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు కోర్టుకు తెలిపారు. రాజకీయ కారణాలతో ట్రయల్ ఆలస్యం కాకూడదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాజకీయ నేత, సీఎం అనే కారణాలతో విచారణలో జాప్యం జరగకూడదని జస్టిస్ సంజీవ్ ఖన్నా అన్నారు. బెయిల్ రద్దు, కేసు విచారణ తెలంగాణ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ పిటిషన్లను కలిపే విచారణ చేపడతామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఆగస్టు 5 నుంచి ప్రారంభమయ్యే వారానికి వాయిదా వేసింది. ఏపీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో ఆయన బెయిల్‌ను రద్దు చేయాలన్న ఎంపీ రఘురామ కృష్ణరాజు వేసిన పిటిషన్‌పై సోమవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జగన్ కేసుల విచారణలో జాప్యంపై కారణాలు తెలపాలని సీబీఐని సుప్రీం ధర్మాసనం ఆదేశం చింది. రఘురామ పిటిషన్ల పై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ నిర్వహించింది. జగన్ కేసుల విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని కూడా రఘురామ మరో పిటిషన్ దాఖలు చేశారు. రెండు పిటిషన్లపై జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం విచారణ జరిపింది. రెండు పిటిషన్లపై రిప్లైకి సీఎం జగన్ మరింత సమయం కోరారు. తదుపరి విచారణ ఆగస్ట్ 5 కి వాయిదా వేసింది. నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాల ధర్మాసనం ఆదేశించింది. బెయిల్ రద్దు, హైదరాబాద్ నుంచి ట్రయల్ మరో రాష్ట్రానికి బదిలీ పిటిషన్లను కలిపే విచారణ చేపడుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణ ఆగస్టు 5 నుంచి ప్రారంభం అయ్యే వారానికి వాయిదా వేసింది.

# ప్రభుత్వంపై దుష్ప్రచారం తగదు..

(మొదటి పేజీ తరువాయి)

**విశాఖ, ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక):** ఏపీలో పెన్షన్ల పంపిణీ అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. పెన్షన్ల పంపిణీకి పది రోజుల సమ యం పడుతుందన్న ఏపీ ప్రభుత్వ ప్రకటనపై టీడీపీ అభ్యంతరం చెబుతోంది. తాజాగా ఈ అంశంపై మంత్రి బొత్స సత్యనారా యణ మాట్లా డుతూ.. ప్రత్యేకంగా ప్రజల్ని ఏప్రిల్ ఫూల్ చేస్తున్నారని అన్నారు. పెన్షన్లు ఆపేయాలని ఎవరు ఎన్నికల కమిషన్‌కు వెళ్లారని ప్రశ్నిస్తూ.. ఇప్పుడు తిరిగి తమపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నూటికి నూరు శాతం పేదవాడి మీద కక్షతో, పేదవాడికి అందకుండా చూడాలని బుద్ధి తో ఇలా చేస్తున్నారని ఆరోపించారు. ఫోరం ఫర్ సిటిజన్ డెమోక్రసీ పేరుతో నిమ్మగడ్డ రమేష్ లాంటి వ్యక్తులు, చంద్రబాబుకు వత్తాసు పలి కేందుకు ఇదంతా చేశారని దీనిని తీవ్రంగా ఆక్షేపిస్తున్నామన్నారు. చంద్రబాబు నంగనాచిలా ప్రత్యేక ఏర్పాటు చేయాలని లేఖలు రాస్తున్నారని మండిపడ్డారు. పెన్షన్ ఇవ్వ డంలో అక్కడ అవినీతి జరిగిందంటే తాను తలదించుకొని వస్తానన్నారు. వాలంటీర్ వ్యవస్థలోఎవరో తప్పు చేస్తే అందరికీ దాని ఆపాదించడం కరెక్ట్ కాదన్నారు. పెన్షన్ పంపిణీకి ప్రత్యేకమైన వ్యవస్థ ఏర్పా టు చేస్తామన్నారు. వాలంటీర్లో, తాత్కాలిక ఉద్యోగులైనా మెర్సి లెటర్ పెట్టుకుంటే కన్సిడర్ చేస్తారని... అలాంటిది వారికి అవకాశాలు ఉండవా అని అన్నారు. ఎన్నికల ముందే ప్రజలు తిరిగి పెన్షన్ కార్యాలయాలకు వెళ్లి పెన్షన్‌ను తెచ్చుకుని దుస్థితి తీసుకువచ్చారని మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శలు గుప్పించారు.

# తీహార్ జైలుకు కేజ్రీవాల్

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కస్టడీని కోర్టు మరోసారి పొడి గించింది. ఈ కేసులో 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధిస్తూ రౌజ్ అవెన్యూ కోర్టు సోమవారం ఉత్తర్వులిచ్చింది. దీంతో ఆయనను తిహార్ జైలుకు తరలించారు. ఈ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అనంతరం కోర్టులో హాజరుపర్చగా.. తొలుత ఏడు రోజులు, ఆ తర్వాత నాలుగు రోజుల పాటు ఈడీ కస్టడీకి న్యాయ స్థానం అప్పగించింది. సోమవారంతో ఆ కస్టడీ ముగియడంతో కేజ్రీని సోమవారం కోర్టు ఎదుట హాజరుపర్చారు. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థ తరఫున వాదనలు వినిపించిన అదనపు సొలి సిటర్ జనరల్ ఎస్వీ రాజు.. ఈడీ కస్టడీ పొడిగింపు కోరడం లేదని తెలిపారు. ఆయనను జ్యుడిషియల్ కస్టడీకి అప్పగించాలని కోరారు. విచారణకు ఆప్‌నేత సహకరించడం లేదు. ప్రశ్నలకు సమా ధానం ఇవ్వడం లేదు. దర్యాప్తును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే ఆయన డిజిటల్ పరికరాల పాస్‌వర్డ్‌లను చెప్పడం లేదు. కొన్ని రోజుల తర్వాత ఆయనను మళ్లీ కస్టడీలోకి తీసుకుంటాం. అప్పటిదాకా జ్యుడిషియల్ కస్టడీ విధించాలని ఈడీ వాదించింది. ఇందుకు న్యాయస్థానం అంగీకరించింది. దీంతో అధికారులు ఆయనను జైలుకు తరలించనున్నారు. కోర్టు లోపలికి వెళ్లే ముందు కేజ్రీవాల్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ చేస్తున్న చర్యలు దేశానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు.

# వెంటనే పింఛన్ల పంపిణీ చేయాలి..

(మొదటి పేజీ తరువాయి)

ఫర్వా లేదన్నారు. పెన్షన్ల పంపిణీకి రాష్ట్రంలో ఉద్యోగులు లేరా అని నిలదీశారు. ఢిల్లీలో మీడియాతో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తీరును తప్పుపట్టారు. పింఛన్ల పంపిణీ ఆలస్యం చేసేందుకు కుట్ర చేస్తున్నారు. ఈ విషయంపై సీఎస్‌తో మాట్లాడాను. 3వ తేదీ నుంచి వారం పాటు పెన్షన్లు ఇస్తామని చెప్పారు. లబ్ధిదారులు పింఛను అందుకునేందుకు 10 రోజులు నిరీక్షించాలా అన్నారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ డీబీటీ ద్వారా ఇవ్వాలని ఈసీ ఆదేశాలిస్తే ఎందుకు అమలు చేయడం లేదన్నారు. డీబీటీ ద్వారా వెంటనే పింఛన్లను పంపిణీ చేయాలి.

# ఎపిలో పెరిగిన అరాచకాలు..

(మొదటి పేజీ తరువాయి)

పుచ్చుకున్నారు. బుద్ధప్రసాద్‌కు పవన్ జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఉపసభాపతి మాట్లాడుతూ.. అవనిగడ్డలో తనను నిలబడాలని పవన్ కోరారని



తెలిపారు. చంద్రబాబు కూడా దీనికి మద్దతు ఇచ్చారన్నారు. తనకు టికెట్ ఖాయం అయిందని.. ఈరోజు అధికారికంగా తన పేరు ప్రకటిస్తారని వెల్లడించారు. ఐదేళ్లుగా ఏపీలో జరగని అరాచకం లేదని అన్నారు. వేలకోట్ల దోపిడీ జరిగిందని ఆరోపించారు. తెలుగు భాష అభివృద్ధికు తాము చేసిన కృషిని ఎన్నోసార్లు మెచ్చుకున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరపున అవనిగడ్డ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలని మండలి బుద్ధప్రసాద్ భావించారు. అయితే టీడీపీ - బీజేపీ పొత్తులో భాగంగా అవనిగడ్డ అసెంబ్లీ టికెట్ జనసేనకు కేటాయించడం జరిగింది. దీంతో మండలి బుద్ధ ప్రసాద్ టీడీపీకి గుడ్‌బై చెప్పేసి జనసేన పార్టీలో చేరారు. ఏపీలో టీడీపీ - బీజేపీలతో పొత్తు కారణంగా జనసేన పార్టీ 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇప్పటికే 19 అసెంబ్లీ స్థానాలకు, 2 ఎంపీ స్థానాలకు అభ్యర్థులతో జాబితా విడుదల చేసింది. ఇక మిగిలింది అవనిగడ్డ, పాలకొండ స్థానాలు మాత్రమే. ఇప్పుడు మండలి రాకతో ఆయన అవనిగడ్డలో పోటీచేసే అవకాశాలు ఉన్నాయి.

# ప్రజాక్షేత్రంలో జగన్‌ను దోషిగా నిలబెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

కూడా కలిపి ఇస్తామని హామీ ఇచ్చారు. పేదలకు పింఛన్ ఇప్పించే వరకు తెదేపా నేతలు రాజీ పడొద్దన్నారు. కలెక్టర్లను కలిసి పింఛన్ ఇళ్ల వద్దే అందేలా చూడాలన్నారు. ప్రజాక్షేత్రంలో జగన్‌ను దోషిగా నిలబెట్టాలి. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత జగన్ రూ.13 వేల కోట్లు గుత్తేదారులకు దోచిపెట్టారు. 15 రోజుల్లో ఎవరెవరికి ఎంత బిల్లులు ఇచ్చారో ప్రకటించాలి. కూటమి ప్రభుత్వం వచ్చాక వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తాం. తటస్థంగా పనిచేసే వారికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. వాలంటీర్లకు నైపుణ్యాభివృద్ధి శిక్షణతో మెరుగైన జీతం వచ్చేలా చేస్తాం' అని చంద్రబాబు తెలిపారు. వలంటీర్లవిషయంలో తాము స్పష్టంగా ఉన్నామని.. వారికి ఎలాంటి అన్యాయం జరగదని చంద్రబాబునాయుడు అన్నారు. వలంటీర్లను వైసీపీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకు వాడుతున్నారనే కారణంతో కేంద్ర ఎన్నికల సంఘం విధులకు దూరం పెట్టిందని తెలిపారు. పెన్షన్లు పంపిణీ చేయొద్దని తాము ఎవరినీ కోరలేదని.. కేంద్ర ఎన్నికల సంఘం కూడా అలా చేయలేదని అన్నారు. ఏపీలో మొత్తం 1.35 లక్షల మంది సచివాలయ సిబ్బంది ఉన్నారని.. వారి ద్వారా ఒక్క రోజులో ఇంటింటికీ పెన్షన్ ఇచ్చే అవకాశం ఉన్నా ప్రభుత్వం వారి సేవలను ఎందుకు వినియోగించుకోట్లేదని చంద్రబాబు ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలకు ఇవ్వాల్సిన డబ్బులు.. సొంత కాంట్రాక్టర్లకు జగన్ ఇచ్చారని మండి పడ్డారు. ఖజానా ఖాళీ చేసి వైసీపీ ప్రభుత్వం పెన్షన్ ఇవ్వలేకపోయిందన్నారు. ఆ నెపాన్ని తమపై, ఎన్నికల సంఘంపై కుట్రపూరితంగా నెడుతోందని ధ్వజమెత్తారు. ఈ ఎన్నికల్లో వైసీపీకి మద్దతిచ్చే కొంతమంది వలంటీర్లపై తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఎన్నికల్లో వలంటీర్లు తప్పులు చేస్తే కేసులు పెట్టే అవకాశం ఉందని.. వాళ్లూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జగన్ రాజకీయ క్రీడలో వలంటీర్ల జీవితాలను నాశనం చేయాలని చూస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్, ఎన్నికలల్లో అవలంభించాల్సిన వ్యూహాలు ప్రతి వ్యూహాలపై నేతలకు దిశానిర్దేశర చేశారు. వైసీపీ ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన విషయాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు. ఒకవేళ పెన్షన్ ఇవ్వకపోతే ఈ నెల నుంచే రూ. 4000 చొప్పున టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తుందని చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలని చెప్పారు. పెన్షన్ల వ్యవహారాన్ని వైసీపీ నేతలు రాజకీయం చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. పెన్షన్ ప్రతి ఒక్కరికీ అందేలాగా ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. వలంటరీ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కేడర్‌కు సూచించారు. 'ప్రజాగళం' సభల స్పందన చూస్తుంటే టీడీపీ, మిత్రపక్షాల గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలనే బలమైన భావన, కసి ప్రజల్లో కనిపిస్తోందన్నారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్‌రెడ్డికి ఆయన ఓటమి తథ్యమైందని గ్రహించారని అన్నారు. అందుకే టీడీపీపై ఫేక్ ప్రచారాలు, కుట్రలకు తెరదీశారని మండిపడ్డారు. పెన్షన్లపై అబద్దాలు, తప్పుడు ప్రచారాలు జగన్ నీచ రాజకీయాలకు నిదర్శనంగా ఉన్నాయని దుయ్యబట్టారు. ప్రతి నెల 1వ తేదీన ఇంటి వద్దనే పెన్షన్ అందించే విషయంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని మండిపడ్డారు. వృద్ధులు, వికలాంగులకు మానవీయ కోణంలో పెన్షన్ ఇంటి వద్దనే ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. తన రాజకీయ లబ్ది కోసం నడి వేసవిలో వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ ఇవ్వకుండా జగన్ వేధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులతో ఇంటింటికీ పెన్షన్ ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ విషయంలో వైసీపీ ప్రభుత్వ కుట్రలు, వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలని టీడీపీ కేడర్‌కు సూచించారు.

తన రాజకీయ లబ్ధి కోసం బాబాయి వివేకానందారెడ్డిని జగన్ చంపించారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ఓట్ల కోసం ఇలాంటి చాలా కుట్రలకు జగన్ తెరలేపారని విమర్శించారు. తజగన్ ప్రభుత్వం గత 15 రోజుల్లో ఎవరెవరికి బిల్లులు ఇచ్చిందో ప్రకటించాలని డిమాండ్ చేశారు. మే 13వ తేదీ తర్వాత ప్రభుత్వ ఖజానాను మాయం చేసి తన కాంట్రాక్టర్లకు కట్టబెట్టేందుకు జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. పేదలకు ఇచ్చే డబ్బుల విషయంలో మాత్రం జగన్ నాటకాలు అడుతున్నారన్నారు. ఇంటింటికీ పెన్షన్ ఇచ్చేలా ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల సంఘం కూడా ఈ మేరకు ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని చంద్రబాబు కోరారు.

# కెసిఆర్ రాజకీయ అసహనానికి పరాకాష్ట

హైదరాబాద్,ఏప్రిల్ 1 (ఆంధ్రపత్రిక): మేడిగడ్డ కుంగుబాటు చిన్న విషయమట..పంటలకు నీళ్లు అందకపోవడం ప్రభుత్వ వైఫల్యమట..ప్రభుత్వం చేతగాకపోతే దిగిపోవాలట... నీరు అందించడం లేదని, కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ మాజీ సిఎం, బిఆర్‌ఎస్ అధినేత రంకెలు వేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తన అక్కసును వెళ్లగక్కారు. తాను ఉండివుంటే అని చెప్పకపోయినా..రైతులకు అలాంటి భ్రమలే కల్పించారు. ఇంతకాలం కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ కెటిఆర్, హరీష్ రావులు అంటే..వారి బాటలోనే కెసిఆర్ విమర్శలు చేశారు. ఆయన మాటలు చూస్తుంటే సగటు మనిషికి కూడా ఆగ్రహం తెప్పించేదిగా ఉంది. చేసేదంతా చేసిన కెసిఆర్ ఇప్పుడు నెపాన్ని కాంగ్రెస్ మీదకు నెట్టాలని చూశారు. తన కాలంలో జరిగిన పాపాలకు కనీసంగా స్పందించడం లేదు. అధికారమంటే బాధ్యత అనే విషయం విస్మరించి, తమకు ప్రత్యర్థులే ఉండకూడదన్న ధోరణితో వ్యవహరించిన కెసిఆర్ అడ్డగోలుగా గెలిచిన ఎమ్మెల్యేలను తన మందలో తోలుకున్నారు. తెలంగాణ పునరేకీకరణ అంటూ వక్ర భాష్యాలు చెప్పారు. కలసి పనిచేద్దామని అన్నారు. ఆనాడు ఆయన చెపింది వేదం అయినప్పుడు ఇప్పుడది అర్థం మారుతుందా ..అన్నది ఆయనే చెప్పాలి. ఇప్పుడేమో ఒకరిద్దరు చిల్లరగాళ్లు పోయినంత మాత్రాన నష్టం లేదని బీరాలు పలుకుతున్నారు. నిజానికి పార్లమెంట్‌కు పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరకని దురవస్థ కేసీఆర్‌కు దాపురించింది. నిన్నటి వరకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కోసం కాంగ్రెస్,బీజేపీలు వెతుక్కొన్నాయి. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని లాక్కున్నాయి. రాజకీయాల్లో అదీ ఎన్నికల ముందు ఇది సర్వసాధారణం. ఇప్పుడు బీఆర్‌ఎస్ తరపున టికెట్ పొందినవారు కూడా మాకొద్దీ టిక్కెట్ అటూ పారిపోతున్నారు. అధికారంలో ఉండగాకేసీఆర్ విర్రవీగిన రోజులు అప్పుడే మరచిపోలేం. అందుకే ఆయనకు ఈ తరహా పతనమే తప్పదని కాలం గట్టిగానే చెప్పింది. అధికారంలో ఉన్నప్పుడు బలమైన నాయకులను పక్కన పెట్టిన కారణంగా ఇప్పుడు అధికారం కోల్పోయాక ఒంటరిగా అఘోరిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంతో మమేకమై పార్టీని నమ్ముకొని ఉన్నవాళ్ల ను కాదని ప్రజాబలం లేని వాళ్లను, తనకు వంత పాడే వాళ్లను కేసీఆర్ తన చుట్టూ భజన బృందందగా చేసుకున్నారు. ఫలితంగా బలమైన నాయకులు దూరమయ్యారు. ప్రజాబలం లేకపోయినా కేసీఆర్ మనసెరిగి వ్యవహరించడం ద్వారా లాభపడుతూ వచ్చిన వాళ్లు ఇప్పుడు ఒక్కొక్కరుగా ఆయనను విడిచి వెళ్లిపోతున్నారు. ఉద్యమకారులను అవమానించిన కెసిఆర్ ఇప్పుడు చిల్లరగాళ్లు అని వ్యాఖ్యానించడం ఆయన ఆక్రోశాన్ని వెల్లగక్కించేలా చేసింది. ఆనాడు అవసరార్థం కెసిఆర్ వద్దకు వచ్చిన వారు..ఇప్పుడు తమ అవసరార్థం మళ్లీ పార్టీ మారుతున్నారు. ఆనాడు ఎంత అవకాశవాదం ఉందో..ఇవాళ కూడా అంతే అవకాశవాదం వుంది. ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన రంజిత్ రెడ్డి, మహేందర్ రెడ్డి తనను పిచ్చోడ్ని చేశారని కేటీఆర్ వాపోయారు. నిజానికి కెసిఆర్ కుటుంబమంతా కలసి ప్రజలను పిచ్చోళ్లను చేశామని వారికి మాత్రమే తెలిసిన విద్య. రాజకీయాల్లో పర్మినెంట్ విధేయత పార్టీ అన్నది ఏనాడో లేకుండా పోయింది. అధికారంలో ఉన్న పార్టీలోనే ఉండడానికి నేతలు ఇష్టపడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరడానికి బీఆర్‌ఎస్‌కు చెందిన అనేక మంది పోటీ పడుతున్నారు. లోక్‌సభ ఎన్నికల కోసం కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థులలో రంజిత్ రెడ్డి, కడియం కావ్య కాంగ్రెస్‌లోకి వెళ్లడం బిఆర్‌ఎస్ పార్టీ దీనావస్తను సూచిస్తోంది. మరికొందరు అదే బాటలో ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో మమేకమై పార్టీనే నమ్ముకున్న వారిలో ఎవరికి కూడా టికెట్ ఇవ్వకుండా తొలినాళ్లలో అవమానం చేశారు. అధికారం వచ్చాక అలాంటి వారిని దూరం పెట్టారు. అందుకే దానిఫలితం కేసీఆర్ ఇప్పుడు అనుభవిస్తున్నారు. కేసీఆర్ పట్ల ఇప్పుడు ప్రజల నుంచి కనీసం సానుభూతి రావడం లేదు. కేసీఆర్ కుటుంబంపై తెలంగాణ సమాజంలో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది. కవితను అరెస్ట్ చేసినా ప్రజల్లో ఎక్కడా సానుభూతి రాలేదు. ఆ కుటుంబ వ్యవహార శైలే ఇందుకు కారణం అని చెప్పిక తప్పదు.. అధికారంలో ఉన్నప్పుడు నిరంకుశంగా వ్యవహరించిన కారణంగానే కెసిఆర్ ప్రజాదరణ కోల్పోయారు.

# మార్చిలో జీఎస్టీ వసూళ్లలో రికార్డు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1 :** దేశంలో మోడీ సర్కార్ ప్రవేశపెట్టిన వస్తు సేవల పన్నురికార్డు వసూళ్లతో దూసుకుపోతోంది. వ్యాట్ స్థానంలో తీసుకురాబడిన జీఎస్టీ ఊహించిన దానికంటే మెరుగైన పనితీరును కనబరుస్తోంది. మార్చిలో రూ. 1.78 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్లు కేంద్రం వెల్లడించింది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఇది 11.5 శాతం ఎక్కువ. ఇది ఇప్పటి వరకు రెండవ అత్యధిక వసూళ్లు కావటం గమనార్హం. గరిష్టంగా ఫిబ్రవరిలో 12.5 శాతం వృద్ధి నమోదైంది. దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన జీఎస్టీలో వృద్ధి (17.6%) నమోదు కావడం వల్ల కలెక్షన్లు పెరిగాయని కేంద్రం తెలిపింది. ఇదే క్రమంలో జీఎస్టీ రీఫండ్స్ రూ.1.65 లక్షల కోట్లుగా నిలిచాయి. 24లో జీఎస్టీ కలెక్షన్లు అంతకుముందు ఏడాదితో పోలిస్తే 11.7% పెరిగి రూ.20.14లక్షల కోట్లు వచ్చినట్లు తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సగటు నెలవారీ వసూళ్లు రూ.1.68 లక్షల కోట్లుగా నిలిచాయి. మునుపటి సంవత్సరం సగటు జీఎస్టీ వసూళ్లు రూ.1.5 లక్షల




కోట్లను అధిగమించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్చి నాటికి తిరిగి చెల్లింపుల రాబడి నికర రూ.18.01 లక్షల కోట్లు, ఇది గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 13.4% వృద్ధి.

# సంక్షేమ సారథికి నీరాజనాలు

(మొదటి పేజీ తరువాయి)

నిమిషాలు పాటు బత్తలపల్లిలోనే జనంతోనే సీఎం జగన్ ఉండారు. బత్తలపల్లిలో మేమంతా సిద్ధం బస్సుయాత్రకు భారీగా జనం పొటెత్తారు. రెండు చోట్ల భారీ గజమాలతో ముఖ్యమంత్రికి ప్రజలు స్వాగతం పలికారు. బత్తలపల్లిలో రోడ్డుకు రెండువైపులా దారిపొడవునా వేచిచూస్తున్న ప్రజలకు బస్సుపై నుంచి ముఖ్యమంత్రి జగన్ అభివాదం చేశారు. కదిరిలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు సీఎం జగన్ హాజరైనారు. కదిరిలో ప్రవేశించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మేమంతా సిద్ధం బస్సుయాత్ర. బస్సుయాత్రలో సీఎం జగన్‌ను కలిసిన వృద్ధురాలు సీఎం జగన్ సమక్షంలో టీడీపీ కీలక నేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు .దారిపొడవునా సీఎం జగన్‌కు అపూర్వ స్వాగతం పలికారు. సత్యసాయి జిల్లాలో కొనసాగుతున్న యాత్ర. నేడు సంజీవపురం నుంచి సీఎం బస్సు యాత్ర ప్రారంభం అవుతుంది.



# ఎన్నికల్లో కూటమిదే విజయం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతున్నారని విజ యవాడ పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. కేశినేని నాని వ్యాఖ్యలపై సుజనా చౌదరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేశినేని నాని స్థాయికి తాను దిగిజారి మాట్లాడలేనని అన్నారు. పదేళ్లు కేశినేని నానితో కలిసి పని చేశానని.. అప్పుడు బాగానే ఉండేవారని.. ఇప్పు డేందుకు ఇలా మాట్లాడుతున్నారో ఆయన్నే అడగాలని అన్నారు. సోమవారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లా డుతూ... తాను ధనికుడిగానే పుట్టానని... తాను ధనికుడినినని ఇప్పుడే నానికీ తెలిసిందా అని ఎద్దేవా చేశారు. ధనికులు అయితే ప్రజలకు సేవ చేయరా.. ప్రజల్లో కలవరా అని ప్రశ్నించారు. ఆయన మాట్లాడినట్లు తనకు నీచంగా మాట్లాడటం రాదన్నారు. తాను విజయవాడ వాసినే.. స్థానికేతురుడని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. విజయవాడలో ఉన్న వారంతా ఇక్కడి వారేనా అని ప్రశ్నించారు. కొంతమంది నేతలు చాలా దిగజారి మాట్లాడుతున్నారని.. వారిపై సానుభూతి వ్యక్తం చేయడం తప్ప తానేమీ చేయలేనని అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ప్రతి రోడ్డూ తనకు తెలుసునని చెప్పారు. ఎన్డీఏ కూటమిలో భాగంగా తనకు ఇక్కడ సీటు ఇచ్చారని చెప్పారు. జనసేన నేత పోతిన మహేష్‌కు టికెట్ రాకపోవడంతో కొంత ఆవేదన ఉండవచ్చని అన్నారు. ఆయనతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడారని చెప్పారు. తెలుగుదేశం - బీజేపీ - జనసేన కూటమి రాబోయే ఎన్నికల్లో విజయం కోసం పోతిన మహేష్ కూడా పని చేస్తారని తెలిపారు. కూటమి నేతల మధ్య ఎలాంటి ఇబ్బందులు లేవని అన్నారు. అందరం కలిసి పని చేస్తామని.. విజయం సాధిస్తామన్నారు. తాను దరఖాస్తు చేయకుండానే.. కూటమి తనను ఎంపిక చేసిందని తెలిపారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన కూటమి ముఖ్య నేతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో గెలిచి ప్రజలకు ఎంతో సేవ చేస్తానని.. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చెస్తానని చెప్పారు. రాజకీయాల్లో గాలి ఏ విధంగా ఉంటే ఆ విధంగానే పని చేయాలని... వ్యతిరేక మార్గంలో చేయలేం కదా అని అన్నారు. తనపై నిందలు వేయడమే వైసీపీ నేతలు పనిగా పెట్టుకు న్నారని మండిపడ్డారు. తన పని తీరేంటో ప్రజలు త్వరలోనే చూస్తారన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లో తనకు పోటీ చేసే అవకాశం గతంలో కూడా రాలేదని చెప్పారు. ఇప్పుడు విజయవాడ వంటి నగరంలో రావడం తన అదృష్టమని తెలిపారు. ఒక ఎమ్మెల్యే ఎంత మంచి పని చేయొచ్చో చేసి చూపిస్తానని అన్నారు. సేవ చేసి మంచి ఎమ్మెల్యేగా ప్రజల్లో స్థానం సంపాదించుకుంటానని సుజనా చౌదరి చెప్పారు.

# ఇమ్రాన్ ఖాన్‌కు బెయిల్ మంజూరు

(మొదటి పేజీ తరువాయి)

ఇమ్రాన్‌ఖాన్, ఆయన భార్య బుష్రా బీబీకి విధించిన శిక్షను ఇస్లామాబాద్ హైకోర్టు రద్దు చేసింది. ఈ కేసులో విధించిన 14 ఏళ్ల శిక్షను ఇమ్రాన్ ఖాన్ దంపతులు పాకిస్థాన్ హైకోర్టులో సవాలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన పాకిస్థానీ హైకోర్టు చీఫ్ జస్టిస్ అమర్ ఫరూఖ్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం ఆ శిక్షను తాత్కాలికంగా నిలిపివేస్తూ బెయిల్‌ను మంజూరు చేసింది. దేశ సార్వత్రిక ఎన్నికలకు కొద్ది రోజుల ముందు జనవరి 31న ఇస్లామాబాద్ అకౌంటబిలిటీ కోర్టు ఈ కేసులో ఇమ్రాన్ ఖాన్, బుష్రా బీబీకి శిక్ష విధించింది. దీంతో.. పదేళ్లపాటు రాజకీయాలకు దూరం అయ్యారు. ఆ ఇద్దరికీ 787 మిలియన్ల జరిమానా కూడా విధించారు. తోషాఖానా కేసులో తదుపరి విచారణ ఈద్ వేడుకల తర్వాత ఉంటుందని ఇస్లామాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్ అమీర్ ఫరూక్ తెలిపారు. మరోవైపు.. ఈ కేసులో తన భార్యకు ఎలాంటి సంబంధం లేదని, ఆమెను అనవసరంగా ఈ ఊబిలోకి లాగుతున్నారని ఇమ్రాన్ ఆరోపించారు. ఇమ్రాన్ ఖాన్ పాకిస్తాన్ ప్రధానిగా ఉన్నప్పుడు ఖరీదైన బహుమతులు అమ్ముకున్నారని ఆరోపణలు వచ్చాయి.

# గ్రామ కార్యదర్శుల ద్వారా పెన్షన్ల పంపిణీ



(మొదటి పేజీ తరువాయి)

వార్డు సచివాలయ కార్యదర్శుల ద్వారా పంపిణీ చేయొచ్చని అన్నారు. వారంలో పింఛన్లు పంపిణీ చేయొచ్చని పలువురు కలెక్టర్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటి పంపిణీకి ఇబ్బంది లేదని తెలిపారు. నగరాలు, పట్ట ణాల్లో ఇంటింటి పంపిణీ కొంచెం కష్టతరమని చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయాల వద్దే పంపిణీ చేస్తే సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ రాత్రికి పింఛన్ల పంపిణీపై మార్గదర్శకాలు సిద్ధం చేస్తామని సీఎస్ జవహర్ రెడ్డి తెలిపారు.

# జ్ఞానవాపి మసీదు వివాదం..

(మొదటి పేజీ తరువాయి)

తిరస్కరించింది. అయితే మసీదు ఆవరణలో హిందువులు పూజలు చేసుకునే అంశంలో మాత్రం ప్రస్తుతానికి యథాతథ స్థితి కొనసాగించాలని స్పష్టం చేసింది. మసీదు సెల్లార్‌లో హిందువులు పూజలు చేసేందుకు అనుమతి నిరాకరించాలన్న మసీదు కమిటీ పిటిషన్‌ను జులైలో విచారిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. కాగా,మసీదు సెల్లార్‌లో హిందువులు పూజలు చేసుకోవచ్చని గతంలో వారణాసి జిల్లా కోర్టు తీర్పునివ్వగా ఈ తీర్పును అలహాబాద్ హైకోర్టు కూడా ధృవీకరించింది.

# రాహుల్‌పై ఈసికి బిజెపి ఫిర్యాదు

(మొదటి పేజీ తరువాయి)

ఫిర్యాదు చేసింది. రాహుల్‌గాంధీపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. అనంతరం పూరీ మీడియాతో మాట్లాడారు. 'రాహుల్ గాంధీ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించారు. ఈవీఎంలపైనా, ఎన్నికల కమిషన్ విశ్వసనీయతపైనా దారుణమైన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘంలో తన మనుషులను పెట్టిందని ఆరోపించారు. రాహుల్ పదే పదే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇందుకుగాను ప్రస్తుత ఎన్నికల్లో అతడి ప్రచారంపై ఆంక్షలు విధించాలి' అని పూరీ డిమాండ్ చేశారు.

# జిల్లాలో ఉపాధి హామి కింద 82 లక్షల
# పని దినాలను కల్పించాలనేది లక్ష్యం

**ప్రతి వారం 5 లక్షల పని దినాలను కల్పించేందుకు ప్రణాళిక..**

**వేసవిలో త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం..**

**- జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు**



**విజయవాడ, 1 ఏప్రిల్ (ఆంధ్రపత్రిక) :** ఉపాధి హామి పథకం ద్వారా పని కోరిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని, 82లక్షల పని దినాలను కల్పించాలనే లక్ష్యం కాగా ప్రతి వారం 5 లక్షల పని దినాలను కల్పించేందుకు ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నామని వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాట్లు జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్ జవహార్ రెడ్డికి వివరించారు.

ఉపాధి హామి, త్రాగునీటి సరఫరా, పెన్షన్ పంపిణీ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. ఎస్ జవహార్ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి కాన్ఫరెన్స్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు మాట్లాడుతూ ఉపాధి హామి పథకం ద్వారా జిల్లాలో పని కోరిన ప్రతి కూలీకి ఉ పాధి కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వారానికి 5 లక్షల పని దినాలు కల్పించే లక్ష్యంతో ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామి ద్వారా చెరువులు పూడిక తీత, డొంక రోడ్లు, డ్రైన్లు అభివృద్ధి, మొక్కలు నాటడం వంటి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని కూలీలకు అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధింత అధికారులను ఆదేశించారు, ఇందులో భాగంగా వేకువ జామునే పనులు మొదలు పెట్టి ఉదయం 10 గంటల వరకు మాత్రమే పనులు జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. పనులు జరిగే ప్రాంతాలలో కూలీలకు గ్రీన్ షేడ్స్, తాటీ, ఈత ఆకులతో తాత్కాలిక పందిళ్ళు వేసేలా చర్యలు తీసుకున్నామని, వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో మెడికల్ కిట్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉ ంచుతున్నామని, గ్రామ



పంచాయతీ సహకారంతో చల్లటి త్రాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో ప్రస్తుత వేసవిలో త్రాగునీటి ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా ప్రణాళిక రూపొందించుకుని అమలు చేస్తున్నామన్నారు. ప్రకాశం బ్యారేజ్లో ప్రస్తుతం 5.2 టియంసిల నీటి నిల్వలు ఉన్నాయని 1.5 టియంసిల వరకు త్రాగు నీటికి ఎటువంటి ఇబ్బంది ఉండదని వివరించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని మంచినీటి చెరువులు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నీటితో నింపేలా చర్యలు తీసుకున్నామన్నారు. మెట్ట ప్రాంతాలలో బోర్ వెల్స్ పరిశీలించి, మరమ్మతులు అవసరమైన వాటికి మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వడగాల్పులు కారణంగా ఎటువంటి ప్రాణ నష్టం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు వేడిగాల్పులకు గురి కాకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలపై ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో త్రాగునీటి చలివేంద్రాలను కూడా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీ ఆధ్వర్యంలో త్రాగునీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించిన్నట్లు తెలిపారు. జిల్లాలో పెన్షన్ దారులకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర ఉన్నతాధికారుల సూచనల మేరకు ఈనెల 3వ తేది నుండి గ్రామ వార్డు సచివాలయాల ద్వారా ప్రతి ఒక్కరికి పెన్షన్ను పంపిణీ చేసేలా చర్యలు తీసుకుటుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి వివరించారు. వీడియోకాన్ఫరెన్స్లో మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డ్వామా పిడి జె. సునీత, డిఆర్డిఏ పిడి కె. శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఇ డి వెంకటరమణ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెన్షన్లు ఆగింది ఖజానా ఖాళీ అయినందునే కానీ ఎన్నికల కమీషన్ మరియు తెలుగుదేశం పార్టీ వల్ల కాదు

**- మాగుంట**

**విజయవాడ, 1 ఏప్రిల్ (ఆంధ్రపత్రిక) :** ఆంధ్ర రాష్ట్రంలో 1.35 లక్షల సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ ల పంపిణీ సాధ్యమే. అధికారంలోకి రాగానే ఇంటి వద్దకే రూ.4000/-ల పెన్షన్ అందిస్తుంది. సకాలంలో పెన్షన్ లు అందిచకపోతే భాద్యులపై ఎలక్షన్ కమీషన్ తగు చర్యలు తీసుకోవాలి. మార్చి నెలలో చివరి 15 రోజులలో 13 వేల కోట్లు తమ అనుకూల కాంట్రాక్టర్ లకు బిల్లులు చేసి ఖజానా ఖాళీ చేసింది నిజం కాదా? వాలంటీర్లను ప్రజాసేవా కార్యక్రమాలకు కాకుండా పార్టీ కార్యక్రమాలకు వాడుకోవడం సమంజసమా? అందువల్లనే ఎన్నికల కమీషన్ వాలంటీర్లను ఎన్నికల విధుల నుంచి దూరం పెట్టింది. తెలుగుదేశం పార్టీ నిజాయితి కలిగి ప్రజాసేవ చేసే వాలంటీర్లను సమర్ధిస్తుంది మరియు వారిని కొనసాగించి తెలుగుదేశం ప్రభుత్వం వద్దకే రూ.4000/- ల పెన్షన్ అందిస్తుంది. కావున ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారు మరియు సెర్ఫ్ పెన్షన్ లు త్వరగా పంపిణీ చేయాలని కోరుచూ తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్ధి గా డిమాండ్ చేస్తున్నాను.



దర్శిలోని ప్రముఖ కాంట్రాక్టర్ శేఖర్ పంతులు గారిని కలిసి భేటీ అయిన ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారులు యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి మరియు దర్శి శాసనసభ అభ్యర్థి డా.కడియాల లక్ష్మి గారి భర్త లలిత్ సాగర్, దర్శి మునిసిపల్ చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, దర్శి మాజీ శాసనసభ్యులు నారాపశెట్టి పాపారావు, నారాపశెట్టి పిచయ్య మరియు తెలుగుదేశం శ్రేణులు



దర్శిలోని ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ దేవత్తు మహానంది మరియు వారి సోదరులతో కలిసి భేటీ అయిన ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారులు యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి మరియు దర్శి శాసనసభ ఇంచార్జి డా.కడియాల లక్ష్మి గారి భర్త లలిత్ సాగర్ మరియు తెలుగుదేశం శ్రేణులు.





దర్శిలో శ్రీ ప్రసన్నఆంజనేయ స్వామి వారి దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి మరియు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.

# ఎస్ఆర్ఎంలో ఎంటెక్ అడ్మిషన్లు ప్రారంభం

**- అడ్మిషన్ పొందిన వారికి 100 శాతం ఫీజు మినహాయింపు**

**- ఏడాదికి రూ. 72 వేల వరకూ స్టైయిఫండ్**

**- పేరున్న కంపెనీల్లో ప్లేస్మెంట్స్**




**అమరావతి, ఏప్రిల్ 01 (ఆంధ్రపత్రిక) :** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఎంటెక్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయి. సృజనాత్మకత, పరిశోధనలను ప్రోత్సహించడమే లక్ష్యాలుగా 2023-24 ఏడాదికిగాను ఎంటెక్లో అడ్మిషన్లు ప్రారంభించినట్లు యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య వై. శివశంకర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంటెక్ అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఉపకార వేతనం కింద 100 శాతం ట్యూషన్ ఫీజు మినహాయింపుతో పాటు ఏడాదికి రూ. 72 వేల వరకూ స్టైయిఫండ్ అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, మరియు మెకానికల్ ఇంజినీరింగ్ లో ఎంటెక్ కోర్సులు అందుబాటులో ఉన్నట్లు ప్రొఫెసర్ శివశంకర్ పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ)లో డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ స్పెషలైజేషన్లు ఉన్నాయనీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్లో లో వీఎల్ఎస్ఐ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ స్పెషలైజేషన్లు, అదేవిధంగా మెకానికల్ ఇంజినీరింగ్ లో థర్మల్ ఇంజినీరింగ్, మెటీరియల్స్ అండ్ మ్యాన్యుఫాక్చరింగ్ టెక్నాలజీ స్పెషలైజేషన్లు అందుబాటులో ఉన్నాయని శివశంకర్ వివరించారు. ఎంటెక్ ప్రోగ్రామ్లో అడ్మిషన్లు పొందగోరు విద్యార్థులు టెన్త్, ఇంటర్, యూజీలో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలనీ, ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా అడ్మిషన్స్ జరుగుతాయని డాక్టర్ శివశంకర్ వివరించారు. ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీలో ఎంటెక్ పూర్తి చేసిన విద్యార్థులకు పేరున్న కంపెనీల్లో లక్షలాది రూపాయల వార్షిక వేతన ప్యాకేజీలు లభిస్తున్నాయనీ, ఇప్పటి వరకూ ఎంటెక్ విద్యార్థులకు విద్యార్థులకు సగటున రూ.10 లక్షల పైన వార్షిక వేతనంతో ఉద్యోగాలు లభించాయనీ, గరిష్ట వేతనం రూ.32 లక్షలుగా డాక్టర్ శివశంకర్ పేర్కొన్నారు. ఎంటెక్ లో ప్రవేశాన్ని కోరు విద్యార్థులు జూన్ నెలాఖరు లోపు ఆన్లైన్లో దరకాస్తు చేసుకోవాలనీ, పూర్తి వివరాలకు 08069886999 సెల్ నెంబరులో సంప్రదించాలని డాక్టర్ శివశంకర్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# గద్దె రామమోహన్ విస్తృత పర్యటన..



**విజయవాడ, 1 ఏప్రిల్ (ఆంధ్రపత్రిక) :** విజయవాడ తూర్పు నియోజకవర్గం గుణదలలో టిడిపి పార్లమెంట్ అభ్యర్థి కేశినేని చిన్ని మరియు గద్దె రామమోహన్ విస్తృత పర్యటన.. అమ్మ కళ్యాణ మండపం వద్ద కేశినేని చిన్నికి, గద్దె రామమోహన్కి మేళతాళాలతో ఘన స్వాగతం పలికిన స్థానికులు.. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు కేశినేని వెంకట్, సీనియర్ నాయకులు బొప్పన భవకుమర్, డివిజన్ అధ్యక్షులు నందిపాటి దేవనంద్, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ అమ్మిశెట్టి వాసు, భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ పోటంశెట్టి నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు సొంగ సంజయ్ వర్మ, జిల్లా మైనార్టీల అధ్యక్షులు షేక్ కరిముల్లా తదితరుల పాల్గొన్నారు..



ఇది రాజస్థాన్ ఇసుక తిన్నెలు కాదు, విజయవాడలో ప్రకాశం బ్యారేజీ దిగువన ఉన్న కృష్ణా నది ఇసుకపై పశువులు తమ ఇంటికి తిరిగి వచ్చే దృశ్యం
ఆంధ్రపత్రిక ఫోటో : సి.హెచ్ విజయ భాస్కర్

aPrinted and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com